



Truth of News
# సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 85 | శనివారం 23 ఆగస్టు 2025 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## చైనాలో చరిత్రలోనే
# అతిపెద్ద సదస్సు!

- హాజరుకానున్న ప్రధాని మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌తో పాటు 20 మంది నేతలు
- చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సదస్సు
- ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు రెండు రోజుల భేటీ
- పాల్గొననున్న ఐరాస సెక్రటరీ జనరల్, ఇతర అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు
- సదస్సు ద్వారా తమ ప్రాబల్యాన్ని చాటుకోవాలని చూస్తున్న చైనా

అమరావతి-సూర్య వాస్తవం, ఆగస్టు 22

చైనాలోని టియాంజిన్ నగరం ఒక భారీ అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సమావేశం ఈ నెల 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనుందని, ఇది సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా శుక్రవారం ప్రకటించింది. ఈ కీలక సమావేశానికి - మిగతా 2లో..

# ఓట్ చోర్ మహారాజ్

## - ప్రజాస్వామ్యాన్ని మోడీ అంతం చేయాలనుకుంటున్నారు : రాహుల్ గాంధీ

పాట్నా- సూర్య వాస్తవం, ఆగస్టు 22



బీహార్‌లో ఓటర్ల హక్కుల యాత్ర ఆరో రోజైన శుక్రవారం ముంగేర్ నుంచి బయలుదేరి భాగల్పూర్ చేరుకుంది.. గతంలో ఓబీసీలను అణచివేశారు. మీకు అవకాశం ఇచ్చారా..? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగం రూపొందించబడింది. అందులో భారతదేశంలోని ప్రజలందరూ ఒకటేనని ఉన్నది. రాజ్యాంగం ప్రతి వ్యక్తికి ఒక ఓటు వేసే స్వేచ్ఛను ఇస్తుంది. ఒక వ్యక్తి ఒక ఓటు, కానీ ప్రధానమంత్రి మోడీ , ఎన్నికల కమిషన్ కలిసి మీ ఓటును దొంగిలిస్తున్నారు. ఓటు చోర్ మహారాజ్ బీహార్‌కు వచ్చారని అన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడుతుండగా.. పవర్ కట్ అయింది. "చూడండి విద్యుత్తును నిలిపివేశారు, కానీ విద్యుత్తును నిలిపివేసి గొంతును అణచివేయలేరు. బీహార్‌లో ఒక్క ఓటును కూడా - మిగతా 2లో..

## తొక్కిసలాట ఘటనలపై
# ఎవరూ రాజీనామా చేయలేదు

- ముఖ్యమంత్రి సిద్ధరామయ్య
- ఐపీఎల్ విజయోత్సవాల్లో తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన
- దేశంలో ఇలాంటి ఘటనలకు ఏ నాయకుడూ రాజీనామా చేయలేదు
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని తొక్కిసలాటలను గుర్తుచేసిన కర్ణాటక ముఖ్యమంత్రి
- ప్రభుత్వ వైఖరికి నిరసనగా సభ నుంచి బీజేపీ, జేడీ(ఎస్) వాకౌట్
- ఐదుగురు పోలీసుల సస్పెన్షన్, ఆర్‌సీబీ, కేఎస్‌సీఏపై క్రిమినల్ కేసులు
- క్షమాపణకు నిరాకరణ, ఘటనపై మరోసారి విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి



బెంగళూరు -సూర్య వాస్తవం, ఆగస్టు 22

ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందిన ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఇలాంటి విషాదకర ఘటనలు జరిగినప్పుడు ఏ నాయకుడూ బాధ్యత వహించి రాజీనామా చేయలేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఖరిని తీవ్రంగా - మిగతా 2లో..

## పార్టీ బలోపేతంపై
# సీఎం చంద్రబాబు ఫోకస్...

- 25 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులు వీరే!
- టీడీపీ పార్లమెంటరీ కమిటీల ఏర్పాటుకు కసరత్తు ప్రారంభం
- 25 నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించిన అధిష్టానం
- పలువురు సీనియర్ నేతలకు కీలక బాధ్యతల అప్పగింత
- మూడు రోజుల పాటు జరగనున్న సర్వసభ్య సమావేశాలు



అమరావతి-సూర్య వాస్తవం, ఆగస్టు 22

ఏపీ అధికార పక్షం టీడీపీ ఇప్పుడు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో పార్టీ కమిటీల ఏర్పాటును పర్యవేక్షించేందుకు పరిశీలకులను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఈ నియామకాలను ఖరారు చేశారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ముగ్గురు సీనియర్ నేతలతో కూడిన బృందాన్ని - మిగతా 2లో..



## శునక ప్రేమికుల
# విజయం..

2లో

- తీర్పును సవరించిన సుప్రీంకోర్టు - వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు ఉత్తర్వుల సవరణ - 8న ఇచ్చిన ఆదేశాల్లో కీలక మార్పులు - టీకాలు వేసి, పట్టుకున్న చోటే వదిలేయాలని ఆదేశం - రేబిస్, దూకుడుగా ఉండే కుక్కలకు మాత్రం మినహాయింపు - వాటిని ప్రత్యేక షెల్టర్లలో ఉంచాలని స్పష్టీకరణ - వివాదాస్పద ఉత్తర్వుల నేపథ్యంలో తాజా మార్గదర్శకాలు



## కుప్పకూలిన రైల్వే బ్రిడ్జి...
# 12 మంది మృతి

- చైనాలో నిర్మాణంలో ఉన్న యెల్లో రివర్‌పై కుప్పకూలిన రైల్వే వంతెన
- ఘటనలో 12 మంది కార్మికులు మృతి, నలుగురు గల్లంతు
- స్టీల్ కేబుల్ ఫెయిల్ అవడమే కారణమని ప్రాథమిక నిర్ధారణ
- ప్రపంచంలోనే అతిపెద్ద స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జిగా గుర్తింపు

చైనా-సూర్య వాస్తవం, ఆగస్టు 22

చైనాలో నిర్మిస్తున్న ఓ భారీ రైల్వే వంతెన నిర్మాణంలో ఉండగానే కుప్పకూలింది. యెల్లో రివర్‌పై శుక్రవారం జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో 12 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురి ఆచూకీ గల్లంతైంది. - మిగతా 2లో..



## ఎన్డీయేలో ఉన్నాం...
# విపక్షాల అభ్యర్థికి ఎలా మద్దతిస్తాం?

- ఢిల్లీలో ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో చంద్రబాబు భేటీ - రాధాకృష్ణన్‌కు టీడీపీ పూర్తి మద్దతిస్తుందని ప్రకటన - ఆయన దేశం గౌరవించే వ్యక్తి అని చంద్రబాబు ప్రశంస - గెలిచే అవకాశం లేకున్నా ఇండియా కూటమి అభ్యర్థిని నిలబెట్టడంపై విమర్శ - ఎన్డీయేలో ఉంటూ ప్రతిపక్ష అభ్యర్థికి మద్దతివ్వలేమని స్పష్టీకరణ


అమరావతి-సూర్య వాస్తవం, ఆగస్టు 22

గెలిచే అవకాశం లేదని స్పష్టంగా తెలిసినప్పటికీ, కేవలం రాజకీయాల కోసం ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని బరిలో నిలుపుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు - మిగతా 2లో..

## దేశానికే ఆదర్శంగా
# ఏపీ 'నైపుణ్యం పోర్టల్'

- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నైపుణ్యం పోర్టల్
- పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా పోర్టల్ ఉండాలన్న లోకేశ్
- దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీకి అనుమతించాలని ఆదేశం

అమరావతి-సూర్య వాస్తవం, ఆగస్టు 22



రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న 'నైపుణ్యం పోర్టల్'ను దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా ఈ పోర్టల్ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో నైపుణ్య అభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ నెలలో ఈ పోర్టల్‌ను - మిగతా 2లో..

## 25న తెలంగాణ
# మంత్రివర్గ సమావేశం..



2లో

- స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం!!
- పంచాయతీ ఎన్నికల కోసం సెప్టెంబర్ 30 గడువు విధించిన హైకోర్టు
- ఎన్నికల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం - రిజర్వేషన్లు రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం ఇచ్చే అవకాశం

## వైసీపీ ముసుగు
# మళ్లీ తొలగింది..

- లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది: షర్మిల
- ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయేకు వైసీపీ మద్దతివ్వడంపై షర్మిల విమర్శ
- బీజేపీతో తెర వెనుక అక్రమ పొత్తు కొనసాగిస్తోందని మండిపాటు
- బాబు, జగన్, పవన్ ముగ్గురూ బీజేపీకి తొత్తులేనన్న షర్మిల



అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 22

ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసీపీ మరోసారి తన బీజేపీ అనుకూల వైఖరిని బయటపెట్టుకుందని, ఆ పార్టీ బీజేపీకి బీ-టీమ్‌గా పనిచేస్తోందన్నది మళ్ళీ - మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ఓట్ చోర్ మహారాజ్

(మొదటిపేజీ తరువాయి)

దొంగిలించనివ్వం. ఇక్కడి ప్రజలు దీన్ని ఓటర్ల హక్కుల యాత్రలో నిరూపించారు" అని అన్నారు.

**నితీశ్ ఇప్పుడు ముఖ్యమంత్రి కాలేరు..తేజస్వీయాదవ్**

రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు ప్రధాని మోడీ సమాధానం ఇవ్వడం లేదని తేజస్వీ యాదవ్ అన్నారు. నితీశ్ వెనక్కి తగ్గారని, ఇది ఆయన చివరి ఎన్నిక అని తేజస్వీ యాదవ్ అన్నారు. నితీశ్ ఇప్పుడు బీహార్ ముఖ్యమంత్రి కాలేరని, బీజేపీ ఆయనతో లెక్కలు తెంచుకోవటం ఖాయమని లిఖితపూర్వకంగా ఇస్తున్నాను. అని చెప్పారు.రాహుల్ గాంధీ ముంగేర్‌కు ఇది మొదటి పర్యటన.

## తొక్కిసలాట ఘటనలపై
# ఎవరూ రాజీనామా చేయలేదు

(మొదటిపేజీ తరువాయి)

నిరసిస్తూ ప్రతిపక్ష నేత ఆర్. అశోక నేతృత్వంలో బీజేపీ, జేడీ(ఎస్) సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. శుక్రవారం నాడు అసెంబ్లీలో ఈ ఘటనపై ప్రకటన చేసిన సిద్ధరామయ్య, ప్రతిపక్షాల విమర్శలను గట్టిగా తిప్పికొట్టారు. "గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో 162 మంది, రాజస్థాన్‌లోని చాముండాదేవి ఆలయంలో 250 మంది, ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆయా సమయాల్లో బీజేపీ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. అప్పుడు ఎవరైనా బాధ్యత తీసుకున్నారా? రాజీనామా చేశారా?" అని ఆయన ప్రశ్నించారు. విదేశాల్లో జరిగిన ఘటనలను కూడా ఆయన ఉదహరించారు.

ఘటన జరిగిన రోజు తాను ఏం చేశారో వివరిస్తూ, "నా 42 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి విషాదం చూడలేదు. ఈ ఘటన నన్ను ఇప్పటికీ కలచివేస్తోంది. ఆ రోజు సాయంత్రం 5:30 గంటల వరకు మరణాల గురించి నాకు తెలియదు. లండన్ నుంచి వచ్చిన మనవడిని తీసుకుని విధానసౌధ వద్ద ఆర్సీబీ ఆటగాళ్ల సన్మాన కార్యక్రమానికి వెళ్లాను. విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రులకు వెళ్లి మృతదేహాలను చూసి తీవ్రంగా చలించిపోయాను" అని సిద్ధరామయ్య తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి మాట్లాడుతూ, "ఈ ఘటనపై వెంటనే మేజిస్టీరియల్ విచారణకు, ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ విచారణకు ఆదేశించాం. ఐదుగురు సీనియర్ పోలీసు అధికారులను సస్పెండ్ చేశాం. అనుమతి లేకుండా కార్యక్రమం నిర్వహించిన ఆర్సీబీ, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ)లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కేసును సీఐడీకి అప్పగించాం. కేవలం క్షమాపణ చెబితే న్యాయం జరగదు, చర్యలు తీసుకుంటేనే జరుగుతుంది. మా బాధ్యతలను మేము నిర్వర్తించాం" అని స్పష్టం చేశారు. అయితే ముఖ్యమంత్రి సమాధానంతో ప్రతిపక్షాలు సంతృప్తి చెందలేదు. "అసలు అనుమతి లేని కార్యక్రమానికి ప్రభుత్వం ఎలా ఒప్పుకుంది? ఉపముఖ్యమంత్రి శివకుమార్ అక్కడకు ఎందుకు వెళ్లారు?" అని ప్రతిపక్ష నేత అశోక ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనికి ముఖ్యమంత్రి తనకు ఆ విషయం తెలియదని బదులిచ్చారు. కార్యక్రమాన్ని 10 నిమిషాల్లో ముగించాలన్న పోలీసుల అభ్యర్థన మేరకే తాను అక్కడికి వెళ్లానని డీకే శివకుమార్ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పడానికి నిరాకరించి, కేవలం విచారం మాత్రమే వ్యక్తం చేయడాన్ని ఖండిస్తున్నామని, ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నామని అశోక ప్రకటించారు. దీంతో బీజేపీ, జేడీ(ఎస్) ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.

## చైనాలో చరిత్రలోనే
# అతిపెద్ద సదస్సు!

(మొదటిపేజీ తరువాయి)

భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా సుమారు 20 మంది ప్రపంచ దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ఈ వివరాలను చైనా విదేశాంగ శాఖ సహాయ మంత్రి లియు బిన్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎస్సీఓ కూటమికి ఈ ఏడాది చైనా అధ్యక్షత వహిస్తోందని, ఆతిథ్య దేశంగా నిర్వహిస్తున్న ఐదో సదస్సు ఇదేనని ఆయన తెలిపారు. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని ధృవీకరించారు. వీరితో పాటు టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంటో, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ వంటి ప్రముఖ నేతలు కూడా ఈ భేటీలో పాల్గొంటారని లియు బిన్ వివరించారు. దక్షిణాసియా నుంచి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్‌తో పాటు 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా ఈ సదస్సుకు రానున్నారు. ప్రస్తుతం ఎస్సీఓ కూటమిలో రష్యా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, బెలారస్, చైనా సభ్యదేశాలుగా ఉన్నాయి.

## కుప్పకూలిన రైల్వే బ్రిడ్జి...
# 12 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

సిచువాన్-కింగ్‌హై రైల్వే ప్రాజెక్టులో భాగంగా ఈ వంతెనను నిర్మిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో సైట్‌లో ప్రాజెక్ట్ మేనేజర్‌తో సహా మొత్తం 16 మంది ఉన్నట్లు 'పీపుల్స్ డైలీ' వెల్లడించింది. స్టీల్ కేబుల్ తెగిపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని ప్రభుత్వ వార్తా సంస్థ జిన్హువా తెలిపింది. ఈ ఘటనలో పది మంది అక్కడికక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.

చైనాలో రెండో అతిపెద్ద నది అయిన యెల్లో రివర్‌పై నిర్మిస్తున్న తొలి రైల్వే స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జి ఇదే కావడం గమనార్హం. అంతేకాదు, ప్రపంచంలోనే అతిపెద్ద స్పాన్ డబుల్-ట్రాక్ స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జిగానూ ఇది గుర్తింపు పొందింది. వంతెనకు చెందిన ప్రధాన ఆర్చ్ భాగం ఒక్కసారిగా నదిలో కూలిపోయిన దృశ్యాలను చైనా సెంట్రల్ టెలివిజన్ (సీసీటీవీ) ప్రసారం చేసింది. సమాచారం అందుకున్న వెంటనే వందలాది మంది సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చైనాలో భద్రతా ప్రమాణాల అమలు బలహీనంగా ఉండటంతో ఇలాంటి నిర్మాణ ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయని విమర్శలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్‌లో కూడా షెన్‌జెన్ నగరంలో ఓ రైల్వే నిర్మాణ ప్రదేశం కూలి 13 మంది కార్మికులు గల్లంతైన విషయం తెలిసిందే.

## పార్టీ బలోపేతంపై
# సీఎం చంద్రబాబు ఫోకస్...

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలకులుగా నియమించారు. అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, ఆనం రామనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, పత్తిపాటి పుల్లారావు వంటి ప్రముఖ నేతలకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ పరిశీలకులు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో సర్వసభ్య సమావేశాలు నిర్వహించి, పార్టీ కమిటీల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను స్వీకరించి, సమన్వయం చేస్తారు. ఈ సమావేశాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**ఆగస్టు 24:** అనకాపల్లి, నర్సాపురం, ఏలూరు, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గాల్లో సమావేశాలు జరుగుతాయి.

**ఆగస్టు 25:** అరకు, కాకినాడ, అమలాపురం, బాపట్ల, రాజంపేట, చిత్తూరు, కడప, హిందూపురం నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహిస్తారు.

**ఆగస్టు 26:** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, నెల్లూరు, తిరుపతి, నంద్యాల, కర్నూలు, అనంతపురం పార్లమెంటు స్థానాల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తారు.

ఈ నియామకాల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్య సమన్వయం పెంచి, పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా టీడీపీ అధిష్టానం ముందుకు సాగుతున్నట్లు స్పష్టమవుతోంది.

పార్లమెంట్ వారీగా సర్వసభ్య కమిటీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

1. అరకు (ఎస్టీ) – బందెలం అశోక్, బడేటి రాధాకృష్ణ, కొండపల్లి శ్రీనివాస్
2. శ్రీకాకుళం – వంగలపూడి అనిత, నజీర్ అహ్మద్, కర్రొతు బంగార్రాజు
3. విజయనగరం – మహ్మద్ అహ్మద్ షరీఫ్, పీజీవీఆర్ నాయుడు (గన్నా బాబు), వాసంసెట్టి సుభాష్
4. విశాఖపట్నం – నిమ్మల రామానాయుడు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కుడిపూడి సత్తిబాబు
5. అనకాపల్లి – ఏలూరి సాంబశివరావు, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, దేగల ప్రభాకర్
6. కాకినాడ – కింజరాపు అచ్చెన్నాయుడు, అరిమిల్లి రాధాకృష్ణ, ప్రణవ్ గోపాల్
7. అమలాపురం – కొల్లు రవీంద్ర, జి.వి. అంజనేయులు, గొట్టిముక్కల రఘురామరాజు
8. రాజమండ్రి – పత్తిపాటి పుల్లారావు, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కొలుసు పార్థసారధి
9. నర్సాపురం – పొంగూరు నారాయణ, నూకసాని బాలాజీ, అనిమిని రవినాయుడు
10. ఏలూరు –గొట్టిపాటి రవి, బుద్దా నాగ జగదీష్, ఎం.ఎస్. రాజు
11. మచిలీపట్నం– కాల్వ శ్రీనివాసులు, దామచర్ల సత్యనారాయణ, పీలా గోవింద సత్యనారాయణ
12. విజయవాడ – పయ్యావుల కేశవ్, బి.టి. నాయుడు, పొలం రెడ్డి దినేష్ రెడ్డి
13. గుంటూరు –ఎన్ఎమ్‌డీ ఫరూక్, మద్దిపాటి వెంకట్రాజు, కిమిడి నాగార్జున
14. నరసరావుపేట – జ్యోతుల నెహ్రూ, కొనకళ్ళ నారాయణ, మందలపు రవి
15. బాపట్ల – పంచుమర్తి అనురాధ, వీరంకి వెంకటగురుమూర్తి, మన్నే సుబ్బారెడ్డి
16. ఒంగోలు – గుమ్మిడి సంధ్యారాణి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కనపర్తి శ్రీనివాస్
17. నెల్లూరు – ఆనగాని సత్య ప్రసాద్, పులివర్తి వెంకట మణిప్రసాద్, దూండి రాకేష్
18. తిరుపతి – మంతెన రామరాజు, ఎస్. సవిత, బుచ్చి రామ్ ప్రసాద్
19. రాజంపేట – ఆనంరామనారాయణరెడ్డి, గన్ని వీరాంజనేయులు, వై. నాగేశ్వరరావు యాదవ్
20. చిత్తూరు –బి.సి. జనార్ధనరెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, పిల్లి మణిక్యాలరావు
21. నంద్యాల – సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోవెలమూడి నాని, పూల నాగరాజు
22. కర్నూలు – నక్కా ఆనందబాబు, బి.కె. పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
23. కడప – బీదా రవిచంద్ర, బి.వి. జయనాగేశ్వరరెడ్డి, నాదెండ్ల బ్రహ్మంచౌదరి
24. అనంతపురం – ఎన్. అమర్నాథ్ రెడ్డి, డా. డోలా బాల వీరాంజనేయస్వామి, మద్దిపట్ల సూర్యప్రకాశ్
25. హిందూపురం – దేవినేని ఉమామహేశ్వరరావు, టి.జి. భారత్, మారెడ్డి శ్రీనివాసరెడ్డి

## ఎన్డీయేలో ఉన్నాం...
# విపక్షాల అభ్యర్థికి ఎలా మద్దతిస్తాం?

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలన్నీ ఏకగ్రీవంగా సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేశాయని, ఆయనకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. రాధాకృష్ణన్ తనకు పాత మిత్రుడని, దేశం గౌరవించదగిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఉపరాష్ట్రపతి పదవికే వన్నె తెస్తారని, అలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు.

"తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు ముందు నుంచే ఎన్డీయేలో ఉంది. కేంద్రంలో, రాష్ట్రంలో మేం ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నాం. అలాంటప్పుడు ప్రతిపక్షాలు మా నుంచి మద్దతు ఆశించడం సరికాదు" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలుగు వ్యక్తి అనే అంశంపై మాట్లాడుతూ, గెలిచే అవకాశం ఉన్నప్పుడే అభ్యర్థిని నిలబెట్టాలని అభిప్రాయపడ్డారు. గతంలో పీవీ నరసింహారావు విషయంలో తెలుగు వ్యక్తి అనే భావనతో కాంగ్రెస్‌లో లేకపోయినా టీడీపీ మద్దతిచ్చిందని, కానీ ప్రస్తుత పరిస్థితులు వేరని ఆయన వివరించారు. కూటమి ధర్మానికి కట్టుబడి ఎన్డీయే అభ్యర్థికే తమ ఓటు ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు.

# దేశానికే ఆదర్శంగా ఏపీ 'నైపుణ్యం పోర్టల్'

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా అధికారులు పోర్టల్ పనితీరు, దాని లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మంత్రి పోర్టల్ డెమోను పరిశీలించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి సమగ్రమైన పోర్టల్ లేదని ఆయన ప్రశంసించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో 'నైపుణ్యం పోర్టల్'ను అనుసంధానించాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు. ఈ పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలు, న్యాక్, సీడాప్‌లను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీని ద్వారా ఏటా సుమారు 50 వేల మంది యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలు కలుగుతుందని వివరించారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

ఇదే సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ వంటి సైన్స్ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేశారు. వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి, వారి చదువుకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు.

# శునక ప్రేమికుల విజయం..

**- తీర్పును సవరించిన సుప్రీంకోర్టు - వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు ఉత్తర్వుల సవరణ - 8న ఇచ్చిన ఆదేశాల్లో కీలక మార్పులు - టీకాలు వేసి, పట్టుకున్న చోటే వదిలేయాలని ఆదేశం - రేబిస్, దూకుడుగా ఉండే కుక్కలకు మాత్రం మినహాయింపు - వాటిని ప్రత్యేక షెల్టర్లలో ఉంచాలని స్పష్టీకరణ - వివాదాస్పద ఉత్తర్వుల నేపథ్యంలో తాజా మార్గదర్శకాలు**

**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం, ఆగస్టు 22**

మొత్తానికి జంతు ప్రేమికులు విజయం సాధించారు. వీధి కుక్కల నియంత్రణ విషయంలో దేశవ్యాప్తంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ సుప్రీంకోర్టు తాజాగా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. గతంలో తాను ఇచ్చిన వివాదాస్పద ఆదేశాలను సవరించిన సర్వోన్నత న్యాయస్థానం, వీధి కుక్కల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వీధి కుక్కలను పట్టుకున్న తర్వాత వాటికి అవసరమైన టీకాలు, డీవార్మింగ్ చికిత్స అందించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం, వాటిని ఎక్కడి నుంచి పట్టుకున్నారో అదే ప్రాంతంలో తిరిగి విడిచిపెట్టాలని ఆదేశించింది. తద్వారా వాటి ఆవాసాలకు భంగం కలగకుండా చూడాలని సూచించింది.

అయితే, ఈ నిబంధన అన్ని కుక్కలకు వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. రేబిస్ వ్యాధితో బాధపడుతున్న కుక్కలను, ప్రజలపై తీవ్ర దూకుడుగా ప్రవర్తించే కుక్కలను గుర్తించి వాటిని వేరు చేయాలని పేర్కొంది. ఇలాంటి ప్రమాదకరమైన కుక్కలకు కూడా రోగనిరోధక టీకాలు వేయాలని, కానీ వాటిని జనావాసాల్లోకి తిరిగి వదలకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెల్టర్లలోనే ఉంచి సంరక్షించాలని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. గత ఆగస్టు 8న సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కొంత గందరగోళానికి దారితీయడంతో, తాజా సవరణలతో స్పష్టత నిచ్చింది. ఈ కొత్త మార్గదర్శకాలు ప్రజా భద్రతతో పాటు మూగజీవాల సంరక్షణను కూడా సమతుల్యం చేసేలా ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## 25న తెలంగాణ
# మంత్రివర్గ సమావేశం..

**హైదరాబాద్ - సూర్య వాస్తవం, ఆగస్టు 22**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 25న సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30తో ముగియనున్న నేపథ్యంలో ఈ మంత్రివర్గ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, ఎన్నికల నిర్వహణపై మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకుని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసే అవకాశం ఉంది.

## వైసీపీ ముసుగు
# మళ్లీ తొలగింది..

(మొదటిపేజీ తరువాయి)

రుజువైందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ప్రకటించడం ద్వారా వైసీపీ అసలు రంగు బయటపడిందని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై ఆమె ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "వైసీపీ ముసుగు మళ్ళీ తొలగింది. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది. మోదీకి దత్తపుత్రుడే అని రాష్ట్ర ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్థమైంది" అంటూ ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా మోడీ పక్షమేనని స్పష్టమైందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలన్నీ బీజేపీకి అనుకూలంగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల ఆరోపించారు. "బీజేపీ అంటే... బాబు, జగన్, పవన్.. ముగ్గురు మోదీ గారి తొత్తులే. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే" అని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు.

టీడీపీ, జనసేన పార్టీలు తెర మీద పొత్తు పెట్టుకుంటే, వైసీపీ మాత్రం బీజేపీతో తెర వెనుక అక్రమ పొత్తు కొనసాగిస్తోందని అన్నారు. వైసీపీ తీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ, ఢిల్లీలో మతపిచ్చి బీజేపీతో దోస్తీ అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని ఆమె వ్యాఖ్యానించారు.

## సంపాదకీయం

# సీఈసీపై అభిశంసన...




ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించడానికి ఆయనపై అభిశంసన తీర్మానం తీసుకువచ్చే అంశాన్ని 'ఇండియా' కూటమి పరిశీలిస్తోంది. ఎన్నికల కమిషనర్‌పై అభిశంసన తీర్మానం తీసుకురావడానికి ప్రతిపక్షాలు సన్నాహాలు ప్రారంభించాయని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు.ఎన్నికల కమిషన్ 'ఓట్ల చోరీ' చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆగస్టు 7న ఆరోపించారు.అయితే, రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమైనవని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈనెల 17న జరిగిన విలేఖరుల సమావేశంలో స్పష్టంచేశారు. సీఈసీ మీడియా సమావేశం తర్వాత, సోమవారం ప్రతిపక్ష పార్టీల ఎంపీల సమావేశం జరిగింది."ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఇతర పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలకు మీడియా సమావేశంలో సీఈసీ సమాధానం ఇవ్వలేదు. బదులుగా, ప్రశ్నలు లేవనెత్తినందుకు ప్రతిపక్షాలను ఆయన ఎగతాళి చేశారు. రాజకీయాల్లో పాల్గొనడం సీఈసీ పనా?" అని వేణుగోపాల్ ప్రశ్నించారు.సీఈసీపై అభిశంసన తీర్మానం తీసుకురావడానికి ప్రతిపక్షాలకు తగినంత సంఖ్యాబలం ఉందని వేణుగోపాల్ అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన చట్ట నిబంధనలను కూడా ఆయన ప్రశ్నించారు.ఇంతకీ, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను ఆ పదవిలో నియమించడం, తొలగించే విధానం ఏంటి?దేశంలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడం ఎలక్షన్ కమిషన్ బాధ్యత. దీని అధికారులను అంటే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్లను భారత రాష్ట్రపతి నియమిస్తారు.దీని కోసం, ముగ్గురు సభ్యుల ఎంపిక కమిటీ సిఫార్సులు చేస్తుంది. ఈ కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు లేదా లోక్‌సభలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ నాయకుడు, కేంద్ర మంత్రి మండలి సభ్యుడు ఉంటారు.కేబినెట్ కార్యదర్శి నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ఎంపిక కమిటీకి అభ్యర్థుల పేర్లను ప్రతిపాదిస్తుంది.ఎన్నికల కమిషనర్ నియామకం, వారి పదవీకాలం, తొలగింపు ప్రక్రియ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్(అపాయింట్మెంట్స్, కండిషన్స్ ఆఫ్ సర్వీస్ అండ్ టెన్యూర్) యాక్ట్, 2023' నిబంధనల ప్రకారం జరుగుతాయి.ఈ చట్టం ప్రకారం, ఈ పదవులకు ఎంపికైన వారు గతంలో ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయి పదవుల్లో పనిచేసి ఉండాలి. ఎన్నికల నిర్వహణలో కూడా అనుభవం ఉండాలి.సదరు అధికారిని ఆరు సంవత్సరాల పదవీకాలం లేదా 65 సంవత్సరాల వయస్సు వరకు (ఏది ముందు అయితే అది) నియమిస్తారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ఇచ్చే సౌకర్యాలు, ప్రయోజనాలను ప్రధాన ఎన్నికల కమిషనర్ పొందుతారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో జ్ఞానేష్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. ఎన్నికల సంఘం సభ్యుల నియామకం కోసం రూపొందించిన కొత్త చట్టం ప్రకారం బాధ్యతలు స్వీకరించిన మొదటి సీఈసీ ఆయనే.2023 చట్టం రాకముందు, ఎన్నికల కమిషనర్ల నియామకం 1991 ఎలక్షన్ కమిషన్ (సర్వీస్ కండిషన్స్ అండ్ కండక్ట్ ఆఫ్ బిజినెస్ ఆఫ్ ఎలక్షన్ కమిషనర్స్)యాక్ట్ ప్రకారం జరిగేది. కానీ ఈ చట్టంలో ఎంపిక ప్రక్రియను నిర్వచించలేదు.ఫలితంగా, ప్రధానమంత్రి, మంత్రి మండలి సలహా మేరకు రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమించేవారు.ఎన్నికల కమిషనర్ల సంఖ్యను ఎప్పటికప్పుడు నిర్ణయించే అధికారం రాష్ట్రపతికి ఉండేది. పాత చట్టం ప్రకారం, ఎన్నికల కమిషనర్ల జీతం సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా ఉండేది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను "సుప్రీంకోర్టు న్యాయమూర్తి మాదిరిగానే, అదే కారణాలతో" పదవి నుంచి తొలగించవచ్చు. 2023 చట్టంలోని సెక్షన్ 11(2) కింద ఇలాంటి నిబంధన ఉంది.ఆర్టికల్ ప్రకారం, "ప్రధాన ఎన్నికల కమిషనర్ సిఫార్సుపై తప్ప మరే ఇతర ఎన్నికల కమిషనర్ లేదా ప్రాంతీయ కమిషనర్‌ను పదవి నుంచి తొలగించకూడదు"రాజకీయ ఒత్తిడి నుంచి ఎన్నికల కమిషన్‌ను రక్షించడానికి, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించే ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా చాలా కష్టతరం చేశారు. 2023లో సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సమీక్షించింది, ఎన్నికల కమిషనర్లను తొలగించే ప్రక్రియను మార్చడానికి రాజ్యాంగ సవరణ అవసరమని పేర్కొంది.సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే విధానాన్ని నిర్దేశించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (4) ప్రకారం, "దుష్ప్రవర్తన లేదా అసమర్థత నిరూపితమైతే" మాత్రమే సీఈసీని తొలగించడానికి చర్య తీసుకోవచ్చు.దుష్ప్రవర్తనలో అవినీతి పద్ధతులు లేదా పదవీ దుర్వినియోగం ఉండవచ్చు. ప్రధాన ఎన్నికల కమిషనర్ పదవికి తగని చర్యలు లేదా అధికారిక విధులను నిర్వర్తించడంలో స్పష్టమైన వైఫల్యాలు కూడా ఇందులో ఉన్నాయని కాలానుగుణంగా కోర్టులు పేర్కొన్నాయి.ప్రధాన ఎన్నికల కమిషనర్ తొలగింపు ప్రక్రియను ప్రారంభించడానికి, పార్లమెంటు ఉభయ సభల సభ్యులు దుష్ప్రవర్తన లేదా అసమర్థతను స్పష్టంగా ఆరోపించే తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి.ప్రతిపాదన ఆమోదం పొందిన తర్వాత, ఆరోపణల చెల్లుబాటును తనిఖీ చేస్తారు. దీని కోసం ఒక కమిటీని ఏర్పాటు చేస్తారు.సీఈసీని తన పదవి నుంచి తొలగించడానికి, పార్లమెంటు ఉభయ సభలలో మూడింట రెండు వంతుల మెజారిటీతో తీర్మానాన్ని ఆమోదించాలి. ఆ తర్వాత, తొలగింపు ఉత్తర్వుకు రాష్ట్రపతి తుది ఆమోదం ఇవ్వాలి.ఆగస్టు 7న జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో భారత ఎన్నికల సంఘంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు.బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి 'ఓట్ల చోరీ'కి పనిచేస్తున్నాయని, 'బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది ఓట్లను దొంగిలించే ప్రయత్నం' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆశ్చర్యకరమైన ఫలితాలు వచ్చిన తర్వాత ఈ సందేహాలు మరింత బలపడ్డాయని ఆయన చెప్పారు.ఇది 'ప్రజాస్వామ్య వ్యతిరేక కుట్ర'గా విమర్శిస్తూ, ఆధారాలంటూ కొన్ని వివరాలు కూడా చూపించారు రాహుల్. దీనికి సంబంధించి కొన్ని ఉదాహరణలిచ్చారాయన. రాహుల్ గాంధీ తాను చెబుతున్నది నిజమని నమ్మితే అఫిడవిట్‌పై సంతకం చేసి, ఫిర్యాదు చేయాలని ఎలక్షన్ కమిషన్ సూచించింది. అంతేకాదు, రాహుల్ ఆరోపణలపై ఎలక్షన్ కమిషన్ మీడియా సమావేశం ఏర్పాటుచేసింది.బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై ప్రతిపక్షాల ఆరోపణలు 'గందరగోళాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నం' అని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను రాజకీయ పార్టీల డిమాండ్ మేరకే మొదలుపెట్టామని ఎన్నికల సంఘం తెలిపింది.ఎస్ఐఆర్‌కి సంబంధించిన డాక్యుమెంట్లను రాజకీయ పార్టీలు నామినేట్ చేసిన బూత్ స్థాయి ఏజెంట్లు ధ్రువీకరిస్తారని జ్ఞానేష్ కుమార్ చెప్పారు.

# వార్నింగ్‌లతో దారికొచ్చేనా



**విజయవాడ–సూర్యవాస్తవం:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కసి మీద ఉన్నారు. పార్టీ నేతల మధ్య విభేదాలను తొలగించేందుకు ఆయన నేరుగా రంగంలోకి దిగుతున్నారు. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నేతల మధ్య తగాదాలను పరిష్కరించాలన్న భావనలో ఉన్నారు. నేతల మధ్య తలెత్తుతున్న విభేదాలు చివరకు పార్టీ ఉనికికే ప్రశ్నార్థకంగా మారనున్నాయి. క్యాడర్ కూడా రెండుగా విడిపోవడం వల్ల ప్రత్యర్థులు లాభపడతారు. ఆ అవకాశం ఇవ్వకూడదన్న విషయం చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే ఎక్కడ ఏ చిన్న వివాదం తలెత్తినా ఆయన నేరుగా ఎంట్రీ ఇచ్చి విభేదాలను పరిష్కరించేందుకు సిద్ధమవుతున్నారు. నివేదికలు కోరుతున్నారు. అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో... అనంతపురం అర్బన్ నియోజ కవర్గంలో అక్కడ ప్రభాకర్ చౌదరికి, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు మధ్య విభేదాలు తీవ్ర మయ్యాయి. సీటు దక్కక పోయినా తాను దగ్గుబాటి ప్రసాద్ విజయం కోసం పనిచేసినా గెలిచిన తర్వాత తన అనుచరులను అణగదొక్కుతున్నారన్న అబి ప్రాయం ప్రభాక్ చౌదరిలో ఉంది. అదేస మయంలో ఆయన జూనియర్ ఎన్టీఆర్ సినిమాపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారి పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. రాష్ట్రంలోని జూనియర్ ఎన్టీఆర్ అభిమానులంతా ఏకమై అనంతపురం ఎమ్మెల్యే నివాసం ఎదుట ఆందోళనకు దిగారు. దీని వెనక ప్రభాకర్ చౌదరి ఉన్నారంటూ దగ్గుబాటి ప్రసాద్ ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ఇద్దరినీ పిలిచి చంద్రబాబు నాయుడు క్లాస్ పీకినట్లు తెలిసింది. ...ఎమ్మెల్యేలకు, కొందరు మంత్రులకు వార్నింగ్ కూన రవికుమార్ విషయంలోనూ... ఇక శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కూడా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. ఆయనకు అక్కడ మంత్రి అచ్చెన్నాయుడుకు మధ్య పొసగడం లేదు. అదే సమ యంలో తాజాగా ఒక ప్రిన్సిపల్ బదిలీ వివా దంలో కూన రవికుమార్ చిక్కుకున్నారు. ప్రిన్సిపల్ ఆత్మహత్యాయత్నం చేయడంతో అది పార్టీకి ఇబ్బం దికరంగా మారింది. కూన రవికుమార్ కొంత దూ కుడుగా ఉంటారు. ఇసుక దందాలు, కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్య వివాదంతో ఆయన పార్టీని ఇబ్బందుల పాటు చేస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన కూన రవికుమార్ కు కనీసం కేబినెట్ ర్యాంక్ పదవి దక్కకపోవడంతో ఆయన అసహనంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో కూన రవికుమార్ నుంచి కూడా చంద్రబాబు నివేదికను కోరినట్లు తెలిసింది. దీనిపై త్వరలో కూనను పిలిచి చంద్రబాబు మాట్లాడతారని తెలిసింది.

**చదవకుండా సంతకాలు పెట్టేస్తారా**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ సమావేశంలో మంత్రుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫైళ్లను పరిశీలించి దానిపై సంతకం చేయాలని అన్నారు. అధికారులు మాటగా కాకుండా లోతుగా అధ్యయనం చేయాలని, ఫైలు పూర్వాపరాలను కూడా తెలుసుకుని క్లియర్ చేయడం మంచిదని సూచించినట్లు తెలిసింది. అలాగే తమకు ఇన్ ఛార్జి పదవి అప్పగించిన జిల్లాల్లో ఎమ్మెల్యేల పనితీరును కూడా గమనించాలని ఆయన కోరినట్లు తెలిసింది. కొందరు ఎమ్మెల్యేల వ్యవహార శైలి పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా తయారైందని, వారిని కంట్రోల్ చేసే బాధ్యత మంత్రులు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. ప్రధానంగా ఎమ్మెల్యేలు తీరు మార్చుకోకుంటే తానే స్వయంగా జోక్యం చేసుకోక తప్పదని హెచ్చరించినట్లు తెలిసింది. తప్పు చేసిన వారు ఎవరైనా వదిలేది లేదని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. చటపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని, జనంలో ఉండాలని, అంతే తప్ప నిత్యం వివాదాల్లో కాదన్న విషయం గుర్తుంచుకోవాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న విపక్షాలు జనంలోకి తీసుకెళ్లి పార్టీతో ప్రభుత్వం కూడా అభాసుపాలు జేసేలా వ్యవహరిస్తారని చంద్రబాబు అన్నారు. అలాగే మహిళల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వ సిబ్బంది, అధికారుల పట్ల మర్యాదపూర్వకంగానే వ్యవహరించాలని, ఏదైనా తప్పు జరిగితే అది ఎత్తి చూపే అవకాశం వేరే మార్గాల ద్వారా ఉంటుందని ఆయన అభిప్రాయపడినట్లు తెలిసింది. సోషల్ మీడియా ప్రజల్లోకి విస్తృతంగా వెళుతున్న ఈ సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా నష్టం వాటిల్లేది వ్యక్తిగతంగా మాత్రమే కాదని, కూటమి ప్రభుత్వానికి అని గుర్తుంచుకోవాలని చంద్రబాబు సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. రోడ్డు మీదకువచ్చి దాడులు చేసే సంస్కృతి ఏంటని ఆయన అభిప్రాయపడినట్లు సమాచారం. ఎమ్మెల్యేలు తమ పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని,పార్టీ పరంగా కాకుండా భవిష్యత్ లో వారికి రాజకీయం చేసేందుకు కూడా అవకాశం ఉండదని ఒకింత గట్టిగానే చంద్రబాబు నాయుడు హెచ్చరించినట్లు చెబుతున్నారు. మొత్తం మీద మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు లైన్ దాటుతున్న ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం

# షర్మిళకు దారేదీ...



**కడప–సూర్యవాస్తవం:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పునరాలోచనలో పడ్డారా? కాంగ్రెస్ లో కొనసాగితే ఇక రాజకీయ భవిష్యత్ ఉండదని ఆమె ఒక క్లారిటీకి వచ్చినట్లు తెలిసింది. అందుకే అప్పుడప్పుడు అలా వచ్చి ఇలా వెళుతున్నారంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎటు చూసినా కాంగ్రెస్ పార్టీకి రాజకీయ భవిష్యత్ లేదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ కు దాదాపుగా నూకలు చెల్లినట్లే. అసలు ఓటు బ్యాంకు కూడా లేదు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీ అధినేత జగన్ కొల్లగొట్టుకుని వెళ్లిపోయారు. ఆ ఓటు బ్యాంకును తిరిగి సాధించడం మాత్రం జరిగే పని కాదు. ఒకవైపు అనాలోచితంగా రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ ను క్షమించకూడదని ప్రజల్లో బలంగా సెంటిమెంట్ నాటుకుపోయింది. అదే సమయంలో జగన్ పార్టీకి దాదాపు పదేళ్ల నుంచి అలవాటు పడిపోయిన ఓటు బ్యాంకు తిరిగి కాంగ్రెస్ వైపునకు చూసే ఛాన్స్ లేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన చేసిన తర్వాత ఎన్ని మార్పులు చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరకు వైఎస్ కుమార్తె అయిన షర్మిలను తెచ్చిపెడితే కనీసం కొన్ని సీట్లు అయినా రకపోతాయా? అని భావించి ఆమెకు పీసీసీ చీఫ్ పదవి ఇచ్చింది. అయితే గత ఎన్నికల్లో సేమ్ సీన్ రిపీట్ అయింది. షర్మిల కూడా పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఇక పార్టీ కేంద్ర నాయకత్వానికి కూడా ఆంధ్రప్రదేశ్ పై ఆశలు వదిలేసుకుంది. అందుకే పెద్దగా ఏపీ పాలిటిక్స్ ను పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదని అంటున్నారు.ఎమ్మెల్యేలకు, కొందరు మంత్రులకు వార్నింగ్ కాంగ్రెస నాయకులు కూడా...రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ దేశమంతా అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావిస్తున్నప్పటికీ ఏపీ పేరును ఎత్తకపోవడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. మరొకవైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై కూడా చాలా మంది నేతలలో ఉన్న అపోహాలు తొలిగిపోయాయంటున్నారు. షర్మిల తన పదవిని అడ్డం పెట్టుకుని కేవలం తన సోదరుడు జగన్ పై విమర్శలు చేయడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, వ్యక్తిగత విభేదాలకే పెద్దపీట వేస్తున్నారని అంటున్నారు. అందుకే పార్టీలో సీనియర్ నేతలు హర్షకుమార్, చింతామోహన్ వంటి నేతలు కూటమి ప్రభుత్వంపై గళం విప్పాల్సి వస్తుందంటున్నారు.

ఈ సమయంలో వైఎస్ షర్మిల వేరే దారి వెతుక్కోవాల్సిందేనా? అన్న అభిప్రాయం ఆమె అనుచరుల నుంచి వినిపిస్తుంది. కాంగ్రెస్ లో ఎన్నాళ్లున్నా ఇంతే పరిస్థితి అని వారు షర్మిలకు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. మరి వైఎస్ షర్మిల ఏం నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఆటో డ్రైవర్లపై కేసులు

- సీఐ బాబి హెచ్చరిక
- ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఆటో స్టాండ్‌లలో సీరియల్ క్రమం తప్పనిసరి
- డ్రైవింగ్ లైసెన్స్, డ్రెస్సు కోడ్ తప్పనిసరి
- నిబంధనలు పాటించని వారిపై ఎలాంటి మినహాయింపులు లేవు




**నాయుడుపేట– సూర్య వాస్తవం, ఆగస్టు 22:** నాయుడుపేట పట్టణంలో ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ బాబి స్పష్టం చేశారు. శుక్రవారం ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించిన ఆయన, నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ – "పట్టణ రహదారులపై అడ్డదిడ్డంగా ఆటోలు నిలిపి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తే వెంటనే కేసులు నమోదు చేస్తాం" అని హెచ్చరించారు. ఆటో స్టాండ్‌లలో సీరియల్ క్రమం పాటించకుండా డ్రైవర్లు వ్యవహరిస్తే వారిపై చర్యలు తప్పవని తెలిపారు. అలాగే ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా డ్రెస్సుకోడ్‌లో ఉండాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని గుర్తు చేశారు. "నిబంధనలు పాటించిన డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కానీ విరుద్ధంగా వ్యవహరించిన వారిపై మాత్రం కఠిన చర్యలు తప్పవు" అని ఆయన స్పష్టం చేశారు.

## జూనియర్ ఎన్టీఆర్‌పై

# ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలు దుర్మార్గం

- నందమూరి హరికృష్ణ సతీమణిని అవమానిస్తే చర్యలుండవా?
- జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ హెచ్చరికతోనే కంటితుడుపు చర్యలు
- మైనార్టీకి చెందిన మహిళనూ అసభ్యంగా దూషించిన దగ్గుపాటి
- కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రశాంతమైన అనంతలో పెచ్చుమీరిన దౌర్జన్యాలు
- టీడీపీ ఎమ్మెల్యేల అరాచకాలకు చంద్రబాబు అండ
- నేను కొట్టినట్టు కొడతా.. మీరు ఏడ్చినట్టు ఏడ్వండి అన్నట్లు బాబు తీరు
- సాటి నటుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే పవన్ స్పందించరా?
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం టౌన్ – సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అనంతపురం జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లిపై అసభ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను చంద్రబాబు మందలించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. సాక్షాత్తూ నందమూరి హరికృష్ణ సతీమణిని అవమానిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత టీడీపీ ఎమ్మెల్యేల అరాచకాలు పెచ్చుమీరుతున్నాయి. టీడీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు బరితెగించి మహిళల పట్ల కూడా అనుచితంగా మాట్లాడటం, వ్యవహరించడం చూస్తున్నాం. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ పైన దారుణమైన వ్యాఖ్యలు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ప్రోత్సహిస్తూ, పైకి మాత్రం వారిపై ఆగ్రహంతో ఉన్నట్లుగా నటిస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లి నందమూరి హరికృష్ణ భార్య. స్వర్గీయ ఎన్టీఆర్ కోడలు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరికి స్వయాన వదిన. అంటే నందమూరి కుటుంబానికి చెందిన మహిళపైనే, ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్న నాయకుడు నోరు పారేసు కుంటే, పైపై మందలింపుల డ్రామాతో సరిపెట్టడానికి చంద్రబాబు ఎందుకు తంటాలు పడుతున్నారు. మీ సతీమణి భువనేశ్వరిపై ఎవరో వ్యాఖ్యలు చేశారంటూ పెద్ద ఎత్తున యాగీ చేసిన చంద్రబాబుకు, తన సోదరి వరస అయ్యే హరికృష్ణ సతీమణి పై సాక్షాత్తు టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదు? నేను కొట్టినట్టు కొడతా.. మీరు ఏడ్చినట్టు ఏడ్వండి అన్న చందాన చంద్రబాబు తీరు ఉంది. నాలుగైదేళ్ల కిందట సోషల్ మీడియాలో మహిళల పట్ల పోస్టులు పెట్టారంటూ రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లను వెదికి వెదికి పట్టుకుని, జైళ్ళ పాలు చేశారు. మరి మీ పార్టీలోనే ఎమ్మెల్యేలుగా ఉన్న వారు, మీ కుటుంబంలోని ఒక మహిళ పట్ల ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఎందుకు కఠినంగా స్పందించడం లేదో చంద్రబాబే చెప్పాలి. సీఎం అండతోనే టీడీపీ ఎమ్మెల్యేలు చెలరేగిపోతున్నారు" అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సాటి నటుడిగా పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. ఎమ్మెల్యే టిక్కెట్ల కోసం చంద్రబాబుకు, నారా లోకేష్‌కు కోట్ల రూపాయలు ఇచ్చాం... ఇప్పుడు సంపాదించుకోవడం మా హక్కు అని టీడీపీ ఎమ్మెల్యేలు బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రశాంతంగా ఉండే అనంతపురంలో కూటమి ప్రభుత్వ వచ్చాక అరాచకాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు పెచ్చుమీరాయన్నారు. ఇటీవల అనంతపురంలో మైనార్టీకి చెందిన మహిళను దగ్గుపాటి అసభ్యంగా దూషించారని తెలిపారు. ఇంటి స్థలానికి సంబంధించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇలాంటి నాయకులకు ప్రజలు సరైన సమయంలో బుద్ధిచెబుతారని అన్నారు.

## పని ఒత్తిడి వల్లే సచివాలయ

# ఉద్యానసహాయకుడు ఇమ్రాన్ మృతి

- మృతికి కారుకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- అదేవిధంగా మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి విన్నవించిన ఇమ్రాన్ కుటుంబ సభ్యులు, సచివాలయ సిబ్బంది





**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 22:** అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి మండలం తిమ్మసముద్రం గ్రామంలో ఉద్యాన సహాయకుడిగా పనిచేస్తున్న వల్లూరి ఇమ్రాన్ గురువారం ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. పనివత్తిడి వల్లే ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వృత్తిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగి ఎలాంటి వ్యసనాలు లేని వ్యక్తి ఇమ్రాన్. అతనే ఆ కుటుంబానికి ఆర్థికంగా వెన్నెముక. ఆలాంటి వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం పలు అనుమానాలకు దారి తీస్తోందని కొందరు వాపోతున్నారు. ఇతను రాయచోటి మండలం, మాసాపేట నివాసి, అయిన ఇమ్రాన్ టి.సుండుపల్లె మండలం, తిమ్మసముద్రం ఆర్.యస్.కె. అసిస్టెంట్ హార్టికల్చర్ అగ్రికల్చర్ లో బాధ్యతలు నిర్వహిస్తూ ఉండేవాడు. ఇతను గత 2 సంవత్సరాలు ముందు తిమ్మ శముద్రం గ్రామానికి ఉద్యాన వృత్తిపట్ల గత 10 సంవత్సరాలుగా యం.పి.ఇ.ఓ.గా పనిచేస్తూ ఎంతో ఏకాగ్రత, క్రమశిక్షణ కలిగి ఎటువంటి వ్యసనాలు గానీ, చెడు అలవాట్లు గానీ లేని వ్యక్తి ఇమ్రాన్ కేవలం పని వత్తిడివలన మాత్రమే ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అని దీనికి అంతటికి కారణం పై అధికారుల ఒత్తిడి వలన ముఖ్యంగా వ్యవసాయ శాఖ 1. క్రాప్ బుకింగ్ మరియు ఇతర పనుల మీద ఒత్తిడి వలన మరియు ఈ తిమ్మసుముద్రం రీ సర్వే విలేజ్ అయినప్పటికీ సర్వేయర్ గాని, వి.ఆర్.ఓ. గానీ సర్వేకి –పంపించకుండా ఈ పంట యాప్ 20 మీటర్లు పరిధిలోకి వెలితేకాని ఫోటో క్యాప్చర్ కాదు దీనికి సంబంధించి సరైన మొబైల్స్ కానీ దానికి కావలసిన నెట్, సిమ్స్ కానీ ఇవ్వకుండా వి.హెచ్.ఎ./వి.ఎ.ఎ. అసిస్టెంట్లు మాత్రమే చేయాలి అని ప్రతిరోజు టార్గెట్లు ఇచ్చి ఒత్తిడి తీసుకొచ్చి వసికంగా గురిచేయడం వలన అతను ఆత్మహత్య చేసుకోవడం జరిగినది అంటూ వారు శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కి కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇందులో ఎ.పి.వి.హెచ్.ఎ.డబ్ల్యూఎ. 2025 అసోసియేషన్ తరపున ఇప్పటికీ చాలాసార్లు లెటర్లు పెట్టడం జరిగింది. సరైన ప్రణాళికలు లేకుండా అలాగే ఇవ్వవలసిన మొబైల్స్ ఇవ్వకుండా 50 మీటర్లు పరథిని తీసివేయండి అని తెలియపరచడం కూడా జరిగింది అని అలాగే ఈ పంట బుకింగ్ మ్యాండేటర్ చేసి మా ఉద్యాన, వ్యవసాయ సహాయకులను పొట్టన పెట్టుకోవడం జరగుతుంది అని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నాం దీన్ని పైన తగు విచారణ జరిపి కారకులపై సత్వరమే కఠిన చర్యలు తీసుకోవాలని చనిపోయినటువంటి ఇమ్రాన్ కుటుంబానికి గవర్నమెంటు నుండి రావలసిన అన్ని ప్రయోజనాలు కల్పించి ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా కలెక్టర్ కు విన్నవించుకున్న వినతిలో తెలియజేయడం జరిగింది అదే విధంగా ఈ పంట నమోదును ప్రతి రాష్ట్రంలో సులభతరం చేసుకుంటూ పోతూంటే మన ఆంధ్రప్రదేశ్ మాత్రం ప్రతి సంవత్సరం క్లిష్టతరం చేసి వి.హెచ్.ఎ/వి.ఎ.ఎ. అసిస్టెంట్లను మాన సికంగా, శారీరకంగా క్షోబకు గురిచేసి వాళ్ళ మరణాలకు కారణం అవుతున్నారని ఏకకాలంలో వ్యవసాయశాఖ పనులు, ఉద్యానశాఖ పనులు, సచివాలయం పనులు పొద్దున్నే చెప్పి సాయంత్రం లోపల పూర్తి చేయవలెనని అనేక మార్లు పోన్లు, యస్.యం.యస్ల ద్వారా అనేక మార్లు విసిగించి అసభ్యకరంగా మాట్లాడుతూ దూషించడం, సస్పెండ్లు, మెమోలు చేసేస్తాము అని బెదిరిస్తు నిరంతరం భయభ్రాంతులకు గురిచేస్తున్నారనీ కూడా తెలిపారు. అదేవిధంగా ఈ వి.హెచ్.ఎ./వి.ఎ.ఎ. అసిస్టెంట్లు క్రింది స్థాయి ఉద్యోగస్తులు అనే చులకన భావంతో ఉ ద్యాన మరియు వ్యవసాయ శాఖ అసిస్టెంట్లను బేదాభిప్రాయ భావాలతో వ్యవసాయ శాఖ వారు చూస్తున్నారు అని పేర్కొన్నారు.ప్రతి పనిలోను ఉద్యానవన సహాయకులను వ్యవసాయ శాఖ వాడుకుంటూ ఉద్యాన వన సహాయకులకు మనశాంతి లేకుండా చివరికి ఇలా బయభ్రాంతులకు గురిచేసి మానసికంగా చంపడం జరుగుతుంది. అన్నారు. ప్రతిసంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లకు వి.హెచ్.ఎ./ ఐ.ఎ.ఎ. లు చనిపోవడం జరుగుతుంది. జాయింట్ అజమాయిషి పెట్టారు కానీ వి.ఆర్.ఓ. లు గానీ సర్వేయర్లు కానీ మేము వి.హెచ్.ఎ/ఐ.ఎ.ఎ.లు రమ్మని చెప్పినా ఉన్నత అధికారులకు తెలియ చెప్పినా కూడా దీనిపై ఎటువంటి స్పందన లేదు. వివిద రకాలు అయిన ఈ పంట వర్షన్ లో మార్చి పనిచేయకుండా చేసి మానసికంగా చేయమని బలవంతం చేస్తున్నారు. ఇదేకాకుండా ఏక కాలంలో ఈ పంట, ఇన్సూరెన్సూ, యం.ఎఫ్.యం. సర్వే, సి.యం.ఐ.డి. యాప్,డి.బి.టి. యాప్, ఎరువల అమ్మకం, ఎ.పి. యం.ఐ.పి, సి.సి.ఆర్.సి, యం.ఐ.డి.హెచ్, ఆర్.కె.వి.వై., ఫించన్లు, సచివాలయానికి సంబందించిన వివిద రకాలు సర్వేలు ఇవి అన్ని కూడా ఏకకాలంలో చేయమని ఒత్తిడి చేస్తున్నారు.మాకు రావాలసిన సాయిల్ షాంపిల్స్, ఆర్.యస్.కె. మొయిన్ టనెన్స్ ఈ పంట ఇన్సెన్ట్స్ , ఎ.పి. ఎఫ్.ఆర్. రిజిస్ట్రేషన్ ఇన్సెంటివ్స్ ప్రభుత్వం సకాలంలో మాకు ఇవ్వమని నిధులు విడుదల చేసినప్పటికి మాపై అధికారులు ఆ నిధులను క్రిందస్థాయి ఉద్యోగస్థులకు అందకుండా దారి మల్లించడం కూడా జరిగింది దీనిపైన కూడా తగు చర్యలు తీసుకోమని పలుసార్లు కలెక్టర్ల నుంచి ముఖ్యమంత్రి వరకు వివిద మాద్యమాలల్లో సాక్షాదారాలతో సహా పంపించినప్పటికి ఇప్పటి వరకు ఎటుంటి చర్యలు తీసుకోలేదు.అని వారు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.


## మహమ్మద్ షరీఫ్ కుటుంబానికి పరామర్శ



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందిన మహమ్మద్ షరీఫ్ కుటుంబాన్ని శుక్రవారం వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప, రమేష్ కుమార్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. మహమ్మద్ షరీఫ్ మృతి పట్ల ఆరా తీశారు. షరీఫ్ మృతి బాధాకరమని, కుమారుడు మహమ్మద్ అలీని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈయన వెంట మాజీ ఉప మండల అధ్యక్షుడు సిద్ధక రామచంద్రారెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువ నాయకులు వినయ్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు నాగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అమలులో జిల్లా మొదటి స్థానంలో ఉండాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం అమలులో జిల్లా మొదటిస్థానంలో ఉండేలా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు శుక్రవారం న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకంపై పోర్టల్ ప్రదర్శన (ఏ కే ఏ పోర్టల్ ప్రదర్శన) నిర్వహించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ సురేష్ పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు ఆదేశాలిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద గుంతకల్లు మండలంలోని గుండాల తాండా, వజ్రకరూరు మండలంలోని వెంకటంపల్లి చిన్నతాండా, వెంకటంపల్లి పెద్దతండా మరియు సింగనమల మండలంలోని నాగులగుడ్డం, నాగుల గుడ్డం తాండా గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద ఎంపిక చేసిన గ్రామాల్లో 20 శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టాలని డిటిడబ్ల్యుఓని ఆదేశించారు. జిల్లాలో ఇతర గ్రామాలలో అభివృద్ధి పనులు చేయాల్సి ఉన్నా అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడంలో జిల్లా ముందంజలో నిలిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మహిళలకు రక్షణగా శక్తి యాప్

- విద్యార్థులకు, మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన
- ప్రతి మహిళ తమ మొబైల్‌లో శక్తి యాప్‌ను డౌనలోడ్ చేసుకోండి
- శక్తి టీం కానిస్టేబుల్ రాజశేఖర్



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం, ఆగస్టు 22:** ఆపద సమయాలలో మహిళలు, అమ్మాయిల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన శక్తి యాప్ గురించి విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ జగదీష్, డీఎస్పీ పోలీసు అధికారులకు, శక్తి టీమ్స్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా అనంతపురం పట్టణంలోని వివిధ విద్య సంస్థలు, కాలేజీల్లో విద్యార్థులకు మహిళలపై జరుగుతున్న నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్ మాట్లాడుతూ....ప్రతి మహిళ తమ మొబైల్ లో శక్తి యాప్‌ను డౌనలోడ్ చేసుకుని, పోలీసుల సాయం పొందేలా చైతన్యపరచాలని సూచించారు. ఈ యాప్ ద్వారా హింసాత్మక ఘటనల నుంచి మహిళలు రక్షణ పొందవచ్చని అన్నారు. ఏదైనా ప్రమాదం తలెత్తితే యాప్ ఓపెన చేసి ఎస్ఓఎస్ బటనను నొక్కితే.. బాధితులు ఉన్న లోకొషనను పోలీసులు గుర్తించి తక్షణమే స్పందిస్తారని తెలిపారు.ఆపద సమయంలో శక్తి యాప్‌కు వచ్చే ఎస్ఓఎస్, డయల్ 112/100 కాల్స్‌తో సంఘటనా స్థలానికి ఈ టీమ్స్ వెళతాయని తెలిపారు. సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు . గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు సంబంధించిన సిబ్బంది అంటూ ఫోన్ చేసి ఓటిపి అడిగితే తెలియచేయరాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ పోలీస్ సిబ్బంది, మహిళ ఏఎస్ఐ సుభద్ర, మహిళా కానిస్టేబుల్ అనిత, రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన

**గుత్తి –సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** గుత్తి పట్టణంలో సీజనల్ వ్యాధుల పట్ల సచివాలయ సెక్రెటరీలు తమ సచివాలయ పరిధిలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి కాలానుగుణ వ్యాదులను అ రికట్టుటకు శానిటేషన్,అధికా రులు సెక్రెటరీలు మరియు ప్రభుత్వ హాస్పిటల్ అధికారుల సమక్షమున ప్రత్యేక స మావేశం ఏర్పా టు చేసిన మున్సిపల్ కమీషనర్ బి.జ బ్బార్ మియా వివరాలు వె ల్లడిస్తూ ప్రతి శుక్రవారంనాడు ఫ్రై డే డ్రైడే కార్యక్రామలులో భాగంగా రేపటి నుండి ప్రత్యేక డ్రైవ్ల ద్వారా వార్డుల యందు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లను నిర్వహిం చాలని ఆదేశించారు.అందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. తమ ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో టెంకాయ చిప్పలు,ర బ్బర్ టైర్లు,పనికిరాని రోళ్లు ఉంచ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచకోకూడదని,ప్రస్తుత వర్షాభా వ కాలం దృష్ట్యా నీటిని వేడి చేసు కుని తాగాలని,పట్టణముజ హెూటళ్లు,చిన్నపాటి టిఫిన్ సెంటర్ల యందు ప్రతి రోజు మూ డు సార్లు పరిశుభ్రం చేయించి,త్రాగు నీటిని ట్యాప్ ద్వారా ఉంచాల ని,6నెలలకు ఒకసారి తమ పరిస రాల సంబంధిత ప్రాంతాలను పరి శు భ్రం అయ్యేలా చర్యలు చేప ట్టాలని కోరారు.ముఖ్యంగా దో మల నివారణను అరికట్టేందుకు మరియు మలేరియా,టైఫాయిడ్ డెంగ్యూ జ్వరాలు రాకుండా ప్రతి ఇంటి వారు నీరు నిల్వ ఉంచే వి షయంలో పరిశుభ్రత లో తీసుకోవలసిన జాగ్రత్తలు శా నిటేషన్ సెక్రెటరీలు, హెల్త్ విభాగాపు సిబ్బంది వారి ద్వా రా అవగాహన చర్యలు ముమ్మరం చేయాలని మున్సిపల్ కమీష నర్ బి.జబ్బార్ మియా, తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో శానిటే షన్ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భా షా,మలేరియా యూనిట్ ఆఫీసర్ ప్రభాకర్,ప్రభుత్వ హాస్పిటల్ హెల్త్ అసిస్టెంట్ వన్నూర్ వలి,శానిటేష న్ సెక్రెటరీలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



నిర్ణీత సమయంలోపు

## రేషన్ పంపిణీ చేయాలి




**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** వృద్ధులు వికలాంగులకు నిర్ణీత సమయంలోపు రేషన్ ఇంటి వద్దకే వెళ్లి అందించాలని లక్కిరెడ్డిపల్లె తాసిల్దార్ క్రాంతికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలం లోని వృద్ధులు, వికలాంగులు కు ప్రతినెల 31వ తేదీ లోపు వారి ఇంటి వద్దకే వెళ్లి వేలు ముద్రలు వేయించుకుని బియ్యం చేర్చాలన్నారు. ప్రతినెల 1వ తారీకు నుండి 15వ తారీకు వరకు మిగిలిన వారికి పంపిణీ జరుగుతుందన్నారు. సకాలంలో పంపిణీ చేపట్టి లక్కిరెడ్డిపల్లె మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో నిలిచేందుకు ప్రతి డీలర్ సాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు తమకు నాలుగు సంవత్సరాలుగా ఆర్థరైజేషన్లు రెన్యువల్ చేయడం లేదని, తాము చలానాలు చెల్లించిన ఆర్థరైజేషన్లు అందించడం లేదని తాహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై అధికారిక కార్యాలయ సిబ్బందితో మాట్లాడి ఆథరైజేషన్లు అందించేలా చూస్తామని తెలిపారు. స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డులలో నమోదు చేస్తూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. కొంతమంది రేషన్ డీలర్లు గతంలో ఉన్న స్టాక్ లోని వ్యత్యాసాలను సరి చేసుకోవాలని, లేనిపక్షంలో ఎవరైనా తనిఖీలు చేపడితే బాధ్యులు రేషన్ డీలర్లే అవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రెడ్డన్న, ఆర్ఐ రాజేష్, రేషన్ డీలర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామచంద్రారెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామచంద్రారెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని కోనంపేట దేవలంపల్లి పిహెచ్సి పరిధిలోని గ్రామాలలో పర్యటించి దోమల నివారణ కార్యక్రమం పై సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫ్రైడే ని డ్రైడేగ పాటించేలా సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున, ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని, దోమల నివారణ చేసుకుంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని తెలిపారు. ఆయన వెంట సబ్ యూనిట్ ఆఫీసర్ జి జయరామయ్య, పి రవీంద్ర, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. బి రేఖ నాయక్, డి.దేవదానం , ఎం పి హెచ్ ఈ ఓ. ,ఆరోగ్య కార్యకర్తలు ఓబులేసు,రాజేంద్ర ప్రసాద్, క్రిస్టఫర్వి,బి బి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలేరియాను నిర్మూలిద్దాం

**- జిల్లా అధికారి ఓబులు**

**రాప్తాడు – సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** ప్రతి గ్రామంలోనూ ప్రజలు తమ ఇళ్లలో మలేరియా నియంత్రణకు మిలాథియాన్ మందు పిచికారి చేయించుకోవాలని మలేరియా నియంత్రణ జిల్లా అధికారి ఓబులు పేర్కొన్నారు. రాప్తాడు మండల పరిధిలోని రామినేపల్లి హంపాపురం గ్రామాల్లో రాప్తాడు పిహెచ్ సి వైద్య సిబ్బంది మలేరియా వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు చేపట్టారు. ఆయా గ్రామాలను జిల్లా మలేరియా నియంత్రణ అధికారి ఓబులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్మికులు మిలాథియాన్ డబ్ల్యూ డిపి 25% మందును ఇంటింటా పిచికారి చేస్తున్న పనితీరును పరిశీలించి తగిన సూచనలు సలహాలు అందించారు. గ్రామాలలో వీధులను డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల లోపల బయట మిలాథియాన్ మందును తప్పనిసరిగా పిచికారి చేయించుకోవాలి. అందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ మందును ఇంటిలోని గోడలపై పిచికారి చేయడం వల్ల దోమలు ఆ గోడలపై వాలినప్పుడు అవి చనిపోతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు రాత్రి నిద్రించే సమయంలో దోమతెరలు కట్టుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంటిలో ఇంటి చుట్టు ప్రక్కల నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. నీటి వనరులపై మూతలు లేదా గుడ్డ పూర్తిగా కప్పి ఉంచే విధంగా కట్టుకోవాలని తెలిపారు. ఈ విధంగా చేస్తే దోమలు పుట్టకుండా కుట్టకుండా చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారులు మద్దయ్య అబ్దుల్ మునాఫ్ సూపర్వైజర్ నూర్ భాషా రాప్తాడు సూపర్వైజర్లు నరసింహులు అరుణ ఎం ఎల్ హెచ్ పి చంద్రకళ హెల్త్ అసిస్టెంట్లు గోపాల్ నారాయణస్వామి ఏఎన్ఎం పుష్పావతి ఆశ కార్యకర్తలు శ్రావణి సావిత్రి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పాత పింఛన్లు తొలగించడం దుర్మార్గమైన చర్య

**- ప్రభుత్వం వెంటనే పునరాలోచించి అందరికీ పింఛన్లు అందేటట్లు చూడాలి**

**- వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాజ ప్రధాన కార్యదర్శి చీర్ల సురేష్ యాదవ్**



**చెన్నూరు–సూర్య వాస్తవం, ఆగస్టు 22:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఏడాది కాలంలోనే దాదాపు నాలుగున్నర లక్షల పెన్షన్లు తీసివేయడం జరిగిందని 15 సంవత్సరాలు నుండి పెన్షన్ తీసుకుంటున్న వారిని కూడా తొలగించడం దారుణమని ఎలాంటి పనులు చేసుకోలేని దివ్యాంగుల పెన్షన్లు తీయడం ఎంతవరకు సబబు అని ప్రభుత్వం దీనిపై పునరాలోచించి సరైన నిర్ణయం తీసుకొని వచ్చే సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అర్హులైన అందరికీ పెన్షన్లు అందేటట్లు చూడాలని వైఎస్ ఆర్సిపి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ప్రధాన కార్యదర్శి చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదికాలం గడిచిన తరుణంలో రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ కేటగిరీలకు సంబంధించిన పెన్షన్లతోపాటు దివ్యాంగుల పెన్షన్లు కూడా తొలగించడం దారుణమని తల్లి తండ్రి లేక అనాథలుగా పెన్షన్ పైనే ఆధారపడి జీవిస్తున్న వికలాంగుల పెన్షన్లు తొలగించడం బాధాకరమన్నారు. ఇలాంటి దివ్యాంగుల పెన్షన్లు తొలగించడంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచించి దివ్యాంగులకు న్యాయం జరిగే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఈ వికలాంగులు, దివ్యాంగులు పెన్షన్లు ఇప్పుడిప్పుడే ఇచ్చినవి కావాని గత 15 సంవత్సరాల నుండి ఈ పెన్షన్లు పొందుతున్నారని అలాంటిది ఇప్పుడే వారి పెన్షన్లు తొలగించడం ఏంటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దివ్యాంగులు వారి పెన్షన్లు తొలగించడంతో దిక్కుతోచని స్థితిలో వారు కుంటుకుంటూ ప్రభుత్వ కార్యాలయాల వెంబడి తిరగడం దురదృష్టకరమన్నారు. ఇలా కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే దాదాపు నాలుగున్నర లక్షల పెన్షన్లు తీసివేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు 50 సంవత్సరాలకి పెన్షన్ వర్తించే విధంగా కృషి చేస్తామని చెప్పిన ప్రభుత్వం, కొత్త పెన్షన్లు దేవుడెరుగు కానీ ఉన్న పెన్షన్లు ఊడగొట్టడం జరిగిందని ఆయన ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇప్పటికే చెన్నూరు మండలంలోని దాదాపు 120 మంది దివ్యాంగుల పెన్షన్లు తొలగించడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల ముందు నాటికి పింఛన్లు 66. 34 లక్షలు ఉండగా 2025 ఆగస్టులోకి వచ్చేసరికి ఇచ్చిన పెన్షన్లు కేవలం 62. 19 లక్షలు మాత్రమేనని తెలిపారు.

15 సంవత్సరముల నుండి పెన్షన్ తీసుకుంటున్నటు వంటి వికలాంగులపై కూడా అనర్హత వేటు వేయడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందని చెప్పడం జరిగింది. దీనిపై పలుచోట్ల నిరసనలకు దివ్యాంగులు దిగడం వారి బాధను వ్యక్తపరచడం తో సగటు మానవునికి కూడా బాధ కలగడం జరిగిందని తెలిపారు. అలాంటిది ఈ విషయమై ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. దివ్యాంగులకు గత ప్రభుత్వంలో ఇంటింటికి వెళ్లి పారదర్శకంగా పెన్షన్లు అందించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. పెన్షనే జీవనాధారంగా భావించే కొంతమంది వృద్ధులు పెన్షన్లు ఆగిపోవడంతో ఆందోళనలకు గురై మరణించిన పరిస్థితి కూడా రాష్ట్రంలో ఏర్పడిందని ఇలా కూటమి ప్రభుత్వం వికలాంగులపై, దివ్యాంగులపై కక్ష సాధింపు చర్యలు మానుకుని వారికి పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

బాల్య వివాహాలు, భిక్షాటన చేసే

## పిల్లలపై సమాచారం ఇవ్వండి

**- కడప మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ ఎస్.శాంతమ్మ**





**చెన్నూరు–సూర్య వాస్తవం, ఆగస్టు 22:** పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో బిక్షాటన చేసే పిల్లలు తో పాటు బాల్య వివాహాలు జరిగిన వెంటనే 1098 కి సమాచారం ఇవ్వాలని కడప మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ ఎస్ శాంతమ్మ కోరారు. చెన్నూరు మండలం చెన్నూరు. కొండపేట ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం కడప మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో సిడిపిఓ ఎస్ శాంతమ్మ మాట్లాడుతూ పిల్లలు ఏ పని చేసినప్పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలు సత్ ప్రవర్తనతో మెలగాలని అప్పుడే పిల్లలు అనుకున్నటువంటి గమ్యస్థానాన్ని చేరుకోగలరని తెలియజేశారు. బిక్షాటన చేసే పిల్లలతో పాటు బాల్యవివాహాలు జరుగుతున్న విషయాన్ని వెంటనే1098 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. 18 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ ఈ చట్టం పరిధిలో వస్తారని వివరించారు. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు పిల్లలు చాలామంది అనేక రకాల సమస్యలతో ఉన్నారని అటువంటి వారికి ప్రభుత్వం మిషన్ వాత్సల్య పథకం ద్వారా అందిస్తున్నటువంటి సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం. లక్ష్మీ ప్రసన్న సిబ్బంది ఐసిడిఎస్ సూపర్వైజర్లు గుర్రమ్మ సచివాలయ మహిళా పోలీసులు. అంగన్వాడి కార్యకర్తలు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు. పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రీ వెరిఫికేషన్ పేరుతో పింఛన్ కట్..




**రాప్తాడు –సూర్య వాస్తవం, ఆగస్టు 22:** రీ వెరిఫికేషన్ పేరుతో వికలాంగుల పింఛన్లు తొలగించడం అత్యంత దారుణ మని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య మండిపడ్డారు. రాప్తాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు వికలాంగుల పింఛన్లు పాత పద్ధతిలోనే కొనసాగించాలని ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎంపీడీవో విజయలక్ష్మికి వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ అన్ని సక్రమంగా ఉన్న మనమే బ్రతకలేక కుటుంబాన్ని పోషించుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. మరి వికలాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు సరిగ్గా ఇవ్వకపోగా పింఛన్లు కూడా కట్ చేస్తే వాళ్ళు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు? అర్హులైన వికలాంగులకు సెప్టెంబర్ 1న పింఛన్ ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి హెచ్ రామయ్య రమేష్ నాయక్ రైతు సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజనేయులు రాప్తాడు సిఐటియు మండల నాయకులు పోతులయ్య సుబ్బిరెడ్డి హమాలీలు లక్ష్మన్న ప్రతాపు మధు నాగేంద్ర నారాయ ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హాలీంకు నివాళులర్పించిన వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ




**పామిడి –సూర్య వాస్తవం, ఆగస్టు 22:** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం మాజీ ఎంపీటీసీ బీ కే రహీం వాళ్ళ అన్నకీ బీకే హలీం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ ఆర్గనైజేషన్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి , పామిడి టౌన్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి వారితోపాటు బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్టు రామచంద్ర, కత్రిమల సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి , మైనార్టీ టౌన్ కన్వీనర్ ఎర్ర గౌస్ , మైనార్టీ జిల్లా లీడర్ ఫయాజ్ , 16 వార్డు ఇంచార్జ్ మహబూబ్ భాషా, వైయస్సార్సీపి నాయకులు తదితరులు పరామర్శించారు.

## కళామతల్లి ముద్దుబిడ్డ మెగాస్టార్ చిరంజీవి

**- అందరికీ ఆదర్శం చిరంజీవి జీవితం : రాజా యాదవ్.**

**- ఘనంగా చిన్నారుల మధ్య చిరు పుట్టినరోజు వేడుకలు ..**





**అనంతపురం టౌన్ – సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** సినిమా రంగంలోనే కాకుండా, నిజ జీవితంలో కూడా ఎంతో మందికి మెగాస్టార్ చిరంజీవి జీవితం ఆదర్శమని జర్నలిస్ట్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం హీరో చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకొని శ్రీ సాయి ట్యుటోరియల్ నందు చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. చిన్నారులచే కేక్ కట్ చేసి చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కళామతల్లి ముద్దుబిడ్డ మెగాస్టార్ చిరంజీవి అనీ, కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించిన వ్యక్తి అని అన్నారు. అలాగే కష్టపడి ఎవరికీ అందనంత ఎత్తులో నిలుచున్న వ్యక్తి చిరంజీవి అని అన్నారు. అలా కష్టపడి ఓ స్థాయికి వచ్చి నేడు దేశంలోనే తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకొని పద్మ భూషణ్, పద్మ వి భూషణ్ లాంటి అత్యున్నత అవార్డులు అందుకున్న ఏకైక వ్యక్తి అని అన్నారు. సినిమా రంగంలో కూడా ఎన్ టి ఆర్, ఎ ఎన్ ఆర్, కృష్ణా, శోభన్ బాబు లాంటి మహా మహులతో నటించి, వారితోనే శభాష్ అనిపించుకుని ఎన్నో నంది అవార్డులు, ఫిల్మ్ ఫేర్ అవార్డులు లాంటివి సాధించి తన జీవితాన్ని సార్థకం చేసుకున్న అరుదైన మహా నటుడు చిరంజీవి అని అన్నారు. చిరంజీవి 70 వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా నిండు నూరేళ్లు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పిల్లలచే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

- రైతు సేవా కేంద్రాలలో అవసరమైన ఎరువులను సిద్ధంగా ఉంచండి
- రసాయనిక ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోండి
- మండలాల వారీగా బృందాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించండి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 22:** జిల్లాలో రసాయనిక ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వ్యవసాయాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ యూరియా కొరత రానివ్వకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ జిల్లాలో రసాయనిక ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే డీలర్లు, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే రసాయనిక ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలించినా, తగినన్ని నిలువలు లేవని నివారించినా సంబంధిత సంస్థలపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో రైతులకు అవసరమైన రసాయనిక ఎరువుల కొరత రానీయకుండా సిద్ధంగా ఉంచుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

అన్ని మండలాల్లో బృందాలు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టాలని కలెక్టర్ సూచించారు.

# ఈతకెళ్లి ముగ్గురు ఎంబీఏ విద్యార్థులు మృతి

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఎంబిఏ చదువుతున్న విద్యార్థులు సరదాగా చెయ్యరు నదికి వెళ్లి బాగా ఎంజాయ్ చేసి చివరగా ఈత కొట్టడానికి నదిలోకి దిగి ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. వివరాల్లో కెళితే రాజంపేట మండలం బోయినపల్లి అన్నమాచార్య పీజీ కళాశాలలో ఎంబీఏ చదువుతున్న 8 మంది విద్యార్థులు గురువారం కళాశాల నుంచి రాజంపేట మండలం బాలరాజు పల్లె వద్ద ఉన్నటువంటి చెయ్యేరు నదికి సరదాగా వెళ్లారు. కాసేపు సరదాగా గడిపి చివరగా ఎనిమిది మంది విద్యార్థులు కలిసి ఈత కొట్టడానికి నదిలోకి దిగారు. ఇందులో రాజంపేట మండలం గాలి వారి పల్లెకు చెందిన సాంబత్తిన దిలీప్(22) వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల చా పట్టణానికి చెందినకు పి కేశవ (22) ఒంటిమిట్ట మండలం కోన రాజు ము పల్లెకు చెందిన కొత్తూరు చంద్రశేఖర్ రెడ్డి (22) లు ఇసుక



ఊబిలో ఇత్రి, కూరుకుపోయి మృతి చెందారు. మిగిలిన 5 మంది విద్యార్థులు ప్రాణాలతో బయటపడి ఒడ్డుకు చేరుకుని రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. విషయం తెలుసుకున్న మన్నూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాలను బయటకు తీసి రాజంపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. ప్రమాదం చోటు చేసుకున్న ప్రదేశాన్ని రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ రెడ్డి పరిశీలించి తోటి విద్యార్థులతో మాట్లాడి వివరాల అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనతో అన్నమాచార్య నీజి కళాశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. నదిలో ఈతకు దిగి మృతి చెందిన విద్యార్థుల బంధువులు తల్లిదండ్రులు విషయం తెలుసుకొని అసుపత్రిలో వేగత జీవితాలుగా పడి ఉన్న కుమారుల మృతదేహాల వద్ద గుండెల విరిసేలా రోదించారు. చదువు పూర్తిచేసుకుని తమకు అండగా ఉండాలనుకున్న సమయంలో కానరాని లోకాలకు వెళ్లడాన్ని జీర్ణించుకోలేక పోయారు. తోటి విద్యార్థులు మృతి చెందడంతో కళాశాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు అసుపత్రికి చేరుకుని బోరున విలపించారు.

## రేఖ గుప్తాపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య యువజన సంఘం లీగల్ అడ్వైజర్ ధారా పవన్



**పత్తికొండ - సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** కర్నూలు జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు ఆర్యవైశ్య సంఘం నాయకులు బిజెపి నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం యువ నాయకులు ధారా పవన్ మాట్లాడుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మీద జరిగిన దాడిని ఖండిస్తున్నామని తీవ్ర ఆవేదం వ్యక్తం చేశారు. ఆ దాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వాళ్ళ డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా దారా పవన్ మాట్లాడుతూ ఒక మహిళ ముఖ్యమంత్రి పై ఆగస్టు 20 ఉదయం సివిల్ లైన్స్ ని తన అధికారిక నివాసంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన ఓ వ్యక్తి రేఖాగుప్తాపై దాడి చేశాడు. ఏ విధంగా దాడి చేయడం హేయమైన చర్య అని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దాడి వెనుక ఏ ఏ అరాచక శక్తులు ఉన్నాయో పరిశీలించి దాడికి కారణమైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఆమె భద్రత సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలని,ఢిల్లీ సీఎం క్షేమంగా ఉండాలని భవిష్యత్తులో ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రజాహిత కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా, మరింత శక్తి, ఉత్సాహాలతో ముందుకు సాగాలని మా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం తరపున మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రవి తేజ జయంతి ఆర్యవైశ్య సంఘం యువ నాయకులు ,కరణం నరేష్ బిజెపి మండల అధ్యక్షులు, భాస్కర్ బిజెపి లీగల్ సెల్ కన్వీనర్, శంకర్ బాబు బిజెపి మద్దికేర మండల ప్రెసిడెంట్, పందికోన గోపాల్ బిజెపి సీనియర్ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డి

**రాయదుర్గం - సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డి



ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌గా పని చేసిన ఆయన టికెట్ రాకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. ఆయన సేవలు గుర్తించి అధిష్ఠానం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించింది.



## మదనపల్లెలో ఏసీపీ సోదాలు

**మదనపల్లె - సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** మదనపల్లెలో శుక్రవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించడంతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరుగులు తీసాయి. కర్నూలు జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసులో ఏఓ గా పని చేస్తున్న మూడే బాలు నాయక్ ఆదాయానికి మించి ఆస్థులు కలిగి ఉన్నాడనే కేసులో పట్టుబడ్డాడు. దీంతో ఏసిబి అడిషనల్ ఎస్పీ విజయకుమారి ఆదేశాల మేరకు.. మదనపల్లె పట్టణం, కురవంకలోని రవీంద్రనగర్లో ఉన్న బాలు నాయక్ కుమారుడు శ్రీకాంత్ నాయక్ ఇంట్లో అదేవిధంగా రామారావు కాలనీలో ఉన్న వియ్యంకుడు వాలేనాయక్ ఇంట్లో ఏసీబీ సిఐ హమీద్ ఖాన్ సిబ్బందితో కలసి సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మదనపల్లెలో రెండు చోట్ల, రాయచోటి, తిరుపతి, కర్నూల్ ప్రాంతాల్లో ఏక కాలంలో సోదాలు చేపట్టామన్నారు. మదనపల్లెలో మాకు లభించిన కొన్ని కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తుది వివరాలను ఉన్నతస్థాయి అధికారులు వెల్లడిస్తారని తెలిపారు.

## రేషన్ డీలర్ల మండల అధ్యక్షునిగా మండ్ల రామాంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షున్ని సన్మానించిన తహాశీల్దార్ క్రాంతి కుమార్

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** లక్కిరెడ్డిపల్లి మండలంలో ఉన్న వివిధ గ్రామాలలో రేషన్ షాపులు నడుపుతున్న డీలర్లు అందరూ కలిసి వారి సమస్యలను అధికారులకు తెలియజేయడానికి, సమస్యల పైన అందరూ కలిసి నిర్ణయాలు తీసుకోవడానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన రేషన్ డీలర్లు అందరూ కలసి ఏకగ్రీవంగా అగ్రహారం డీలర్ అయినటువంటి మండ్ల రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా సుబ్బయ్య, సెక్రటరీగా అన్వర్ ను ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎన్నుకోబడినటువంటి రామాంజనేయులను డీలర్లు అందరి సమక్షంలో తాసిల్దార్ క్రాంతి కుమార్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీలర్లు కృష్ణారెడ్డి,ముప్పాల నరసింహారాజు, మోటుపల్లి శివకుమార్, ఆంజనేయ నాయుడు,వెంకన్న నాగరాజు, ఓబులేసు, అమీర్ బాబు శ్రీనివాసులు రెడ్డి,పి సుబ్బయ్య, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో హెచ్ఐవిపై అవగాహన


- క్విజ్ పోటీలు



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అన్నమయ్య వారు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంయుక్తంగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు మండల, డివిజనల్ స్థాయిల్లో ఎంపికైన జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు రాయచోటి గవర్నమెంట్ జూనియర్ ఇంటర్ గర్ల్స్ కాలేజీలో నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి అడిషనల్ డి.ఎం.హెచ్.వో. డాక్టర్ రమేష్ బాబు , డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డాక్టర్ రవి , జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వి. భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ..ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించ బడుతుందని, జనాభాలో హెచ్ఐవి మరియు సుఖవ్యాధుల పై అవగాహన కల్పించడం, సురక్షిత పద్ధతులు పాటించడం, హెచ్ఐవి పాజిటివ్ వారిపట్ల వివక్షను తగ్గించడం, మరియు విద్యార్థుల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. అలాగే ఎక్కువ మంది హెచ్ఐవి పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడమే ఈ క్విజ్ ఉద్దేశమని వివరించారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయి పోటీలలో హాజరు కావలసి ఉంటుందని తెలిపారు.

**క్విజ్ విజేతలు:** ప్రథమ బహుమతి - ప్రతిభ జూనియర్ కాలేజ్ విద్యార్థులు (రాయచోటి) రెండవ బహుమతి - కృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కాలేజ్ (మదనపల్లి)తృతీయ బహుమతి - గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్ (రాయచోటి)విజేతలందరికీ జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో క్యాష్ ప్రైజ్‌లు వారి స్వంత బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడతాయి. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి అవగాహనతో ముందడుగు వేస్తే, హెచ్ఐవీ రహిత సమాజం నిర్మించవచ్చని" తెలిపారు.జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వి.భాస్కర్ మాట్లాడుతూ, వైద్య శాఖ తరఫున వివిధ రకాల హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో పీసీఎస్‌యుఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ స్వాతి , వారి సిబ్బంది, అలాగే లింక్ వర్కర్ అల్లవల్లి వారి బృందం పాల్గొని విజయవంతం చేశారు.

## పింఛను కోసం దివ్యాంగుల వినతి



**కదిరి - సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్లలో అనర్హత వేటుతో నిజమేనా దివ్యాంగులపై పింఛన్లు వేటు వేయడం వల్ల చాలామంది దివ్యాంగులు జీవన భృతి కోల్పోతూ వారి జీవనం నిరాధారం కావడంవల్ల చాలా ఇబ్బందులుకు గురైపోతామని ఖాద్రి దివ్యాంగుల సంఘం కదిరి అధ్యక్షులు కడియం పార్టీ సూర్యనారాయణ చారి ఆధ్వర్యంలో కదిరి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ ఖాద్రి దివాంగుల సంఘం అధ్యక్షులు కడియం పార్టీ సూర్యనారాయణ ఆచారి మాట్లాడుతూ దివ్యాంగుల పింఛన్లలో భాగంగా ఎంతోమంది దివ్యాంగులు తమ తమ బ్రతుకు తెరువు నిమిత్తం శారీర సహకారం సహకరించక అంగవైకల్యం తో ఏ పని చేయలేక ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్లపై తమ కుటుంబ భారాన్ని మోస్తూ నానా ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్లను తొలగించడం ప్రభుత్వానికి సబబు కాదని ప్రభుత్వానికి తెలియజేశారు అర్హత కలిగిన వారికి యధావిధిగా పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు ,ఈ కార్యక్రమంలో శ్రీ ఖాద్రి దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కడియంపాటి సూర్యనారాయణ చారి, సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్ అంజి, మంజునాథ్, చారుపల్లి గంగాధర్, రఘునాథ్ రెడ్డి, తదితర దివ్యాంగుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై అదుపు తప్పిన లారీ


- తృటిలో తప్పిన ప్రమాదం
- హైవే రక్షణ కమ్మిలే లారీకి కవచమయ్యాయి




**పెళ్లకూరు- సూర్య వాస్తవం, ఆగస్టు 22:** నెల్లూరు-చెన్నై జాతీయ రహదారిపై దొరవారిసత్రం సమీపంలో శనివారం ఘోర ప్రమాదం తప్పింది. వివరాల ప్రకారం, చెన్నై వైపు నుండి వస్తున్న లారీ దొరవారిసత్రం వద్ద ఓవర్ బ్రిడ్జిపై అదుపుతప్పి రక్షణ కమ్మిలను ఢీకొట్టింది. దీంతో లారీ బోల్తా పడకుండా కమ్మిలను తాకుతూ సర్వీస్ రోడ్డులోకి దిగి ఆగిపోయింది. అదృష్టవశాత్తూ, ఆ సమయంలో సర్వీస్ రోడ్డులో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. డ్రైవర్, క్లీనర్ ఇద్దరూ క్షేమంగా బయటపడ్డారు. అయితే రహదారి రక్షణ కమ్మిలన్నీ దెబ్బతినడంతో హైవే అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సన్నారెడ్డి దయాకర్ రెడ్డి

- శుభాకాంక్షలు తెలిపిన పలువురు బీజేపీ నేతలు
- సీనియర్ నేతల ప్రశంసలు అందుకున్న దయాకర్ రెడ్డి
- ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన నాయుడుపేట బీజేపీ పట్టణ అధ్యక్షుడు పి.రాజశేఖర్ రెడ్డి



**నాయుడుపేట- సూర్య వాస్తవం, ఆగస్టు 22:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సన్నారెడ్డి దయాకర్ రెడ్డి రెం డవసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాయుడుపేట బిజెపి పట్టణ అధ్య క్షులు పి.రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా నియమితులైన సన్నారెడ్డి దయా కర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.




# మెగా 157 టైటిల్ రిలీజ్

హైదరాబాద్ : మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులందరికీ ఒక సర్‌ప్రైజ్ అందింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెగా 157వ సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాకు 'మన శంకరవరం ప్రసాద్‌గారు' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాకు ఉపశీర్షికగా 'పండగకి వస్తున్నారు' అని పేర్కొన్నారు. చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్ ఇచ్చారు. వెంకటేష్ ఈ సినిమాలో అతిథి పాత్రలో కనిపించనున్నారని గతంలో వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఆ విషయం కూడా స్పష్టమయినట్టయింది. అయితే ఇప్పుడు తెలుగు సినీ యువ దర్శకులంతా చదువుకుంటున్న రోజుల్లో మెగాస్టార్ సందడి మామూలుగా ఉండేది కాదు. చాలా మందికి సినిమా అంటే చిరంజీవిదే అన్నట్లు ఆయన గుర్తింపు సంపాదించుకున్నారు. అశేష అభిమాన గణాన్ని సొంతం చేసుకున్నారు. అందుకే ప్రస్తుత డైరెక్టర్స్ లో అనేక మంది చిరు ఫ్యాన్సే.అందుకే చిరంజీవిని.. కెరీర్ లో ఒక్కసారైనా డైరెక్ట్ చేయాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో మెగాస్టార్ కొంత కాలంగా యంగ్ డైరెక్టర్స్ తో వర్క్ చేసేందుకు మొగ్గు చూపిస్తున్నారు. యువ దర్శకుల చెప్పిన కథలు వింటున్నారు. వాళ్లు కూడా తాము ఇప్పటికే ఫిక్స్ అయిన విధంగా చిరును చూపించాలని ఫిక్స్ అయిపోయారు.

ఈ సినిమాలో చిరంజీవి సరసన సినీనటి త్రిష హీరోయిన్‌గా కనిపిస్తున్నారు. 'మన శంకర వరప్రసాద్‌గారు' సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ పుట్టినరోజు బహుమతి మెగా అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సినిమా టైటిల్, గ్లింప్స్‌కు వీక్షకుల నుండి మంచి స్పందన లభిస్తోంది.

# మెగాస్టార్‌కు శుభాకాంక్షల వెల్లువ





హైదరాబాద్ : మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టిన రోజును పురస్కరించుకొని సోషల్ మీడియా వేదికగా చిరుకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు అభిమానులు, అగ్ర కథనాయకులు చిరంజీవితో తమకున్న అనుబంధాన్ని పంచుకుంటూ విషెస్ చెబుతున్నారు. 'హ్యాపీ బర్త్‌డే.. వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి గారు' అంటూ అల్లు అర్జున్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కలిసి డ్యాన్స్ చేస్తోన్న ఫొటోను పోస్టు పెట్టారు.

"పుట్టినరోజు శుభాకాంక్షలు డియర్ చిరంజీవి. ఎప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో చేసుకోవాలని కోరుకుంటున్నాను":వెంకటేశ్

"చరిత్రలో చిరస్థాయిగా.. మా గుండెల్లో చిరుస్థాయిగా. లవ్‌యూ బాస్. హ్యాపీ బర్త్‌డే" హరీశ్ శంకర్

"నేను చూసిన మొదటి హీరో మా మామయ్య. ఆయన జీవితం నాకు ఆదర్శం. మామ చేతి నడకే ఈ రోజు నా పయనం. ఆయన నేర్పిన నడవడికే ఓ జీవిత పాఠం. మామయ్యే నా సర్వస్వం. కష్టమైనా, సుఖమైనా.. ఆయన తోడుంటే అదే కొండంత ధైర్యం. మామయ్య మాటే నాకు శాసనం. ఎప్పటికీ ఆయనే నా బలం. మీ మెగాస్టార్.. మన మెగాస్టార్.. నా ముద్దుల మామయ్య చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు" : సాయి దుర్గా తేజ్

"మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు. విశ్వంభర గ్లింప్స్, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి" : నారా రోహిత్

"సెన్సేషన్‌కు 70 ఏళ్లు.. కాలం గడుస్తున్నకొద్దీ మీపై ప్రేమ ఎప్పటికీ పెరుగుతూనే ఉంటుంది. నాలాంటి మిలియన్ల మందిలో స్ఫూర్తి నింపినందుకు కృతజ్ఞతలు సర్ " : తేజ సజ్జా

"ఇండియన్ సినిమా గాడ్ ఫాదర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీ సినీ ప్రయాణం ఎంతోమందికి ఆదర్శం. మీ ఎనర్జీ ఓ అద్భుతం. మీ తదుపరి సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" : మంచు మనోజ్

"భారతీయ సినిమాకు గర్వకారణం, మిలియన్ల మంది హృదయస్పందన మా అన్నయ్య మెగాస్టార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు": దర్శకుడు బాబీ

"తనను తాను శిల్పంగా మలచుకొని కొన్ని తరాల్లో స్ఫూర్తినింపిన పద్మవిభూషణ్ చిరంజీవికి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు" : వంశీ పైడిపల్లి



# ఆతిథ్య దేశాల మధ్య తొలి పోరు



- సెప్టెంబర్ 30న భారత్ ఐ శ్రీలంక ఢ
- నవీ ముంబయికి తరలిన బెంగళూరు మ్యాచ్‌లు
- ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ కొత్త షెడ్యూల్ విడుదల

ముంబయి: ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌కు భారత్, శ్రీలంక ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ క్రమంలో బెంగళూరులో జరిగే మ్యాచ్‌లను నవీ ముంబయికి మార్చడంతో కొత్త షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) శుక్రవారం విడుదల చేసింది. నవీ ముంబయిలో ఉన్న డివై పాటిల్ స్టేడియంలో మొత్తం ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో మూడు లీగ్ మ్యాచ్‌లు, ఒక సెమీఫైనల్, నవంబర్ 2న జరిగే ఫైనల్ మ్యాచ్ కూడా ఉంది. సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2వరకు జరిగే టోర్నీ తేదీల్లో మార్పు లేదు. కానీ వేదికలు, మ్యాచ్‌ల తేదీలు మారాయి. గౌహతిలోని ఎసిఎ స్టేడియం, ఇండోర్‌లోని హెూల్కర్ స్టేడియం, విశాఖపట్టణంలోని విడిసిఎ స్టేడియం, కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో మహిళల వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

**టీమిండియా మహిళలు ఆడే మ్యాచ్‌ల షెడ్యూల్, వేదిక..**

సెప్టెంబర్ 30(మంగళ) : ఇండియా ఐ శ్రీలంక గౌహతి
అక్టోబర్ 5(ఆది) : ఇండియా ఐ పాకిస్తాన్ కొలంబో
9(గురు) : ఇండియా ఐ దక్షిణాఫ్రికా విశాఖపట్నం
12(ఆది) : ఇండియా ఐ ఆస్ట్రేలియా విశాఖపట్నం
19(ఆది) : ఇండియా ఐ ఇంగ్లండ్ ఇండోర్
23(గురు) : ఇండియా ఐ న్యూజిలాండ్ నవీ ముంబయి
26(ఆది) : ఇండియా ఐ బంగ్లాదేశ్ నవీ ముంబయి
29(బుధ) : తొలి సెమీఫైనల్ గౌహతి/కొలంబో
30(గురు) : రెండో సెమీఫైనల్ నవీ ముంబయి
02(ఆది) : ఫైనల్ నవీ ముంబయి

# ఫైనల్‌కు తుంగభద్ర వారియర్స్

## క్వాలిఫయర్-2లో ఓడిన భీమవరం బుల్స్ -నేడు టైటిల్ పోరు

విశాఖపట్నం: విసిఎ-విడిసిఎ క్రికెట్ స్టేడియంలో జరిగిన క్వాలిఫయర్-2లో తుంగభద్ర వారియర్స్‌జట్టు ఐదు వికెట్ల తేడాతో భీమవరం బుల్స్‌ను చిత్తుచేసింది. దీంతో తుంగభద్ర వారియర్స్ శనివారం జరిగే టైటిల్ పోరుకు సిద్ధమైంది. శుక్రవారం జరిగిన క్వాలిఫయర్-2లో తుంగభద్ర వారియర్స్ బ్యాటర్ గుత్తా రోహిత్(87బీ 40బంతుల్లో 3ఫోర్లు, 9సిక్సర్లు) విధ్వంస ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. దీంతో భీమవరం బుల్స్ నిర్దేశించిన 184పరుగుల లక్ష్యాన్ని తుంగభద్ర జట్టు19 ఓవర్లలోనే సునాయాసంగా ఛేదించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భీమవరం బుల్స్‌కు శుభారంభం లభించింది. హిమాకర్(23), రేవంత్‌రెడ్డి(19) తొలి వికెట్‌కు 42పరుగులు జతచేశారు. ఆ తర్వాత భీమవరం జట్టు వరుసగా వికెట్లు కోల్పోయినా.. తోట శ్రావణ్(71నాటౌట్‌బీ 40బంతుల్లో 3ఫోర్లు, 6సిక్సర్లు), ముప్వల యువాన్(41బీ 31బంతుల్లో 5ఫోర్లు, సిక్సర్) ఆదుకున్నారు. వీరిద్దరు కలిసి 4వ వికెట్‌కు 90పరుగులు జతచేశారు. దీంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 5వికెట్లు కోల్పోయి 183 పరుగులు చేసింది. తుంగభద్ర బౌలర్లు ఎం. దీపక్‌కు నాలుగు వికెట్లు దక్కాయి. అనంతరం తుంగభద్ర ఓపెనర్లు చంద్ర కేశవ(7), జ్ఞానేశ్వర్(0) నిరాశపరిచినా.. రోహిత్(87), ప్రశాంత్ కుమార్(64నాటౌట్‌బీ 41బంతుల్లో 4ఫోర్లు, 4సిక్సర్లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో మెరిసారు.

చివర్లో డి. రెడ్డి(14) కూడా రాణించడంతో ఆ జట్టు 19 ఓవర్లలో 188 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. భీమవరం బుల్స్ బౌలర్లు హరిశంకర్, సత్యనారాయణ రాజుకు రెండేసి, భువనేశ్వర్ రావుకు ఒక వికెట్ దక్కాయి. నేడు అమరావతి రాయల్స్, తుంగభద్ర వారియర్స్ జట్ల మధ్య టైటిల్ పోరు జరగనుంది.



## సీఎం చంద్రబాబు

# చేసిన కృషి ఫలితమే మహిళలకు నిధులు

### - ఎమ్మెల్యే సునీత



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** సామాన్య మహిళలను నమ్మి బ్యాంకులు కోట్ల రూపాయలు నిధులు ఇస్తున్నాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కృషి ఫలితమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలియజేశారు.కనగానపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు స్త్రీ నిధి రుణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరయ్యారు.గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు పూలమాలలు బొకేలతో ఘన స్వాగతం పలికారు.కనగానపల్లి మండలంలోని 513 మంది స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.4.46కోట్ల రుణాల మెగా చెక్కును ఎమ్మెల్యే మహిళలకు అందజేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళను తమ కాళ్ల మీద తాము నిలబడటమే కాకుండా కుటుంబాల్ని పోషించే స్థాయికి తీసుకొచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. ఆ రోజు ఆయన డ్వాక్రా సంఘాలను తీసుకుని రాకపోతే మహిళల పరిస్థితి వేరేలా ఉండేదన్నారు.ఈ రోజు మహిళలు స్వయంగా వ్యాపారంతో పాటు ఇతర వాటిలో రాణిస్తున్నారన్నారు. ఎవరికైనా బ్యాంకులు రుణాలు ఇవ్వాలంటే అంత తొందరగా నమ్మరని కానీ డ్వాక్రా సంఘాలకు ఏమాత్రం ఆలోచించకుండా కోట్ల రూపాయలు రుణాలు ఇస్తున్నారన్నారు. ప్రస్తుతం రుణం తీసుకున్న ప్రతి మహిళ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంతే కాకుండా క్రమం తప్పకుండా డబ్బు తిరిగి చెల్లించాలన్నారు. గ్రూపులు ఎక్కడా డీఫాల్ట్‌లో పడకుండా చూసుకోవాలన్నారు. మహిళల కోసం మన ప్రభుత్వం ఎన్నో చేస్తోంది ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాము. తాజాగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కూడా కల్పించామన్నారు.

దీనిపై ప్రతి మహిళ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆడబిడ్డ నిధి పథకం కూడా అమలవుతుంది. ఇందుకు సంబంధించిన సర్వే కూడా జరుగుతోందన్నారు. అలాగే 50ఏళ్లకే పింఛన్ ఇచ్చే పథకం కూడా అమలు చేస్తారని తెలిపారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

### - అర్హులైన పింఛన్‌దారులకు పింఛన్లు అందిస్తాం
### - ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, వై.నాగేశ్వరరావు యాదవ్, డీసీఎంఎస్ ఛైర్మన్





**ప్యాపిలి -సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** ప్యాపిలీలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కు,ఎమ్మెల్యే సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ప్యాపిలీ మండల ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే కి వివరించడం జరిగింది. కొన్ని సమస్యలు అక్కడికక్కడే అధికారులు పరిష్కరించడం జరిగింది. అంగవైకల్యం పింఛన్లు రద్దు అయినవారు భయపడవద్దు అని, అర్హులైన వారితో మరల అర్జీ తీసుకొని ఎంపీడీఓ పరిశీలించి మంజూరు చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం కస్తూరిబా గర్ల్స్ స్కూల్ ను సందర్శించి అక్కడ వైద్య శిభిరం నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా, వసతులు సరిగా ఉన్నాయా, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విషయం లో ఏదైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.


## మెగాస్టార్ చిరంజీవి అభిమానుల సంబరాలు



**పామిడి– సూర్య వాస్తవం, ఆగస్టు 22:** పామిడి పట్టణంలో . పద్మభూషణ్ సినీ చరిత్ర రారాజు కష్టాన్ని నమ్ముకుని అభిమాన గుండెల్లో చిరస్థాయిగా నిలిచినటువంటి మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా పామిడి పట్టణంలో చిరంజీవి అభిమానులు జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం లో పూజలు చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం అభిమానులు మాట్లాడుతూ సినీ చరిత్రలో ఎవరి అండ దండా లేకున్నా కేవలం కష్టాన్ని నమ్ముకుని అందరి హృదయాల్లో చిరంజీవిలా ఎదుగుతూ ఆరు సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు అభిమానులు సంపాదించుకున్న ఏకైక నటుడు మెగాస్టార్ చిరంజీవి సినీరంగంలో గతంలో చేయూతనిచ్చేవారు లేక కొంతమందికే సినీ లోకం పరిమితమైనది మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలోకి ప్రవేశించిన తర్వాత ఎంతోమందికి చేయూతనిస్తూ అందరికీ న్యాయం చేస్తూ సినీ చరిత్ర రారాజుల భరించారు గతంలో ఒక పార్టీ చిరంజీవిని చీకొట్టి చులకనగా చూసినందుకు ఈరోజు ఆ నాయకుడుకు ప్రజలు ఎలా చేయకుంటారో అందరికీ తెలుసు ఏది ఏమైనా కొంతమందికి పదవులు వస్తుంటాయి పోతుంటాయి ఎప్పటికీ మెగాస్టార్ అనే పదవి ఎవరూ సొంతం చేసుకోలేరని అభిమానులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు కత్రిమల సుబ్బు, లాయర్ సతీష్,రవి, కరూర్ జగదీష్,షేక్షా, వడ్డే రాము, లాలు స్వామి,సూర్య,కొండాపురం రవి,సిద్ధా, సురేంద్ర, సాయి, రామంజి,దస్తగిరి అబ్దుల్ ఆటో సిద్ధ కాజా జమీర్,షాషావలి,రాయుడు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి

### - టీడీపీ ఇన్‌ఛార్జి శ్రీరామ్



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 22:** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ధర్మవరం టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు.మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారం కోసం పరిటాల శ్రీరామ్ 2వ రోజు సచివాలయాలకు వెళ్లారు. ధర్మవరం పట్టణంలోని 21 27 32 34 సచివాలయాలకు టీడీపీ నాయకులు అర్జీలతో వెళ్లారు.ఇందులో 27వ సచివాలయానికి శ్రీరామ్ స్వయంగా వెళ్లి ప్రజలు ఇచ్చిన అర్జీల గురించి చర్చించారు.ఇందులో సంక్షేమ పథకాలకు సంబంధించి చిన్న చిన్న కారణాలతో అర్హులకు పథకాలు అందకపోవడం గుర్తించి మాట్లాడారు. వీటిని వెంటనే సంబంధిత పత్రాలు అప్ లోడ్ చేసి పథకాలు వచ్చేలా చూడాలని ప్రభుత్వ అధికారులకు సూచి ంచారు. ముఖ్యంగా ఇళ్లు ఇంటి పట్టాలు చేనేతల ఉచిత విద్యుత్ రేషన్ కార్డులు పింఛన్లు వంటి దరఖాస్తులు ఎలాంటి తప్పిదాలు లేకుండా అప్ లోడ్ చేయాలన్నారు. అర్హులకు ఎక్కడా అన్యాయం జరగకూడదన్నారు. సచివాలయల్లో పరిష్కారమయ్యే అర్జీల బాధ్యత మీదేనన్నారు. హౌస్ మ్యాపింగ్ కు సంబంధించి త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.టీడీపీ నాయకులు ప్రతి అర్జీ విషయంలో జవాబుదారీగా ఉండాలన్నారు.ఏ అర్జీని ఎవరి వద్దకు తీసుకెళ్తే పరిష్కారం అవుతుందనేది స్పష్టంగా చూడాలని తెలియజేశారు.

## ఒక బొట్టు రక్తం ఒక ప్రాణానికి జీవనాధారం

### - పత్తికొండ జనసేన పార్టీ సమన్వయకర్త చిప్పగిరి రాజశేఖర్



**పత్తికొండ టౌన్– సూర్య వాస్తవం, ఆగస్టు 22:** పద్మవిభూషనుడు, ఆపద్బాంధవుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు శుభ సందర్భంగా ఈరోజు పత్తికొండ టౌన్ నందు,అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు వైపి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చిప్పగిరి రాజశేఖర్ పాల్గొని ఉదయం 10 గంటలకు కర్నూల్ రోడ్,సుస్వాగతం బోర్డ్ దగ్గర,టివిఎస్ షోరూంఎదురుశిబిరం ప్రారంభించడం జరిగింది, తదనంతరం మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు, అలాగే జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చిప్పగిరి రాజశేఖర్ మరియు చిరంజీవి యువత అధ్యక్షుడు వైపి క్రాంతి కుమార్ బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారు, ఖాజా హుస్సేన్, సలీం, మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్ గల్లా రామచంద్ర, వడ్డే జయరాముడు రామకృష్ణ, వీరేష్, కర్ణం రవి, ఇస్మాయిల్, ధను, ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షుడు వలి, మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని బ్లడ్ డొనేషన్ చేశారు.

## ఘనంగా పద్మభూషణ్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**తనకల్లు - సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** మండల కేంద్రంలోని కొణిదెల చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి పండగ వాతావరణంలో జరుపుకున్నారు. జనసేన పార్టీ యువ నాయకులు యుగంధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానులకు, మిఠాయి తినిపించుకొని, అభిమానులకు పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం చిరంజీవి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ పేదలకు ఆహార ప్యాకెట్లు పంచుతూ చిరంజీవి ఇలాంటి పుట్టినరోజులు 100 ఏళ్లు జరుపుకోవాలని కోరారు. పవన్ కళ్యాణ్ అభిమానులు మార్కెట్ డైరెక్టర్ యుగంధర్, యోగి,, సాయి, నవీన్ చంద్ర, హరి, బాబా, విష్ణు, శ్రీనివాసులు, మురళి, తదితరులు పాల్గొన్నారు.



## తగరకుంట రోడ్డు మరమ్మతులు పూర్తి చేస్తాం



**రాప్తాడు - సూర్య వాస్తవం , ఆగస్టు 22 :** తాను తోపుగా చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే నిర్వాకంతో ఐదేళ్లుగా అనంతపురం- తగరకుంట మార్గంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. అనంతపురం నుంచి తగరకుంట మార్గంలో జరుగుతున్న రోడ్డు పనులను రాప్తాడు మండలంలోని భోగినేపల్లి గ్రామం దగ్గర ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 3నెలల్లో రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామని అన్నారు. అనంతపురం నుంచి తగరకుంట రోడ్డులో బి.యాలేరు గ్రామ సమీపంలో 14.2 కిలోమీటర్లు నుంచి 39కిలోమీటర్లు వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతింది. సుమారు 25 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి 2021లో ప్రారంభించి 2023లో పూర్తి చేసేవిధంగా పనులు చేపట్టాల్సి ఉంది. కానీ అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డితో పాటు ఆయన సోదరులు కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను బెదిరించడంతో వాళ్ళు పనులు చేయలేదన్నారు. దీంతో గత ఐదేళ్లు ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు.రాత్రి వేళల్లో ప్రమాదాలు కూడా జరిగాయన్నారు. ఈనెల 20 తేదీలోపు పనులు ప్రారంభించాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించాను.అధికారులు వెంటనే స్పందించడంతో 2రోజుల క్రితం పనులు ప్రారంభించామన్నారు.రోడ్డు నిర్మాణం నాణ్యతగా ఉండాలని కాంట్రాక్టర్లకు తెలియజేశారు.

## ఎక్కువ ప్రమాదం కల గర్భవతుల నిర్వహణపై శిక్షణ

### - డీఐఓ డాక్టర్ ఉషశ్రీ

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** జిల్లా కేంద్రం రాయచోటిలోని కే. రామాపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా లోని పి. హెచ్. సి , యూ. పి. హెచ్. సి. లలో పని చేయుచున్న వైద్యులకు "సమీకృత ఎక్కువ ప్రమాదం కల గర్భవతుల జాడలను గుర్తించి వారికి సుఖ ప్రసవం నిర్వహించడం పై మూడవ విడతలో భాగంగా రెండు రోజుల శిక్షణ ఇవ్వడం జరుగుచున్నాదని అన్నారు. ఇందుకుగాను రాష్ట్ర రాజధానిలో శిక్షణ పొంది వారి ద్వారా జిల్లాలో పని చేయుచున్న వైద్యులకు శిక్షణ ఇస్తున్నామని డాక్టర్ ఉషశ్రీ అన్నారు. ఈ సందర్బంగా ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుచు మాతాశిశు మరణాలను తగ్గించుటలో భాగంగా ఇటువంటి శిక్షణలు వైద్యులకు ఇచ్చి తద్వారా వారి ద్వారా ప్రమాద సంకేతాలు గల గర్భవతుల జాడలను గుర్తించి వారి ఆరోగ్య పరిస్థితి నెలవారీగా ట్రాక్ చేసి సుఖ ప్రసవము అయ్యే విదంగా ఎలా ప్రణాలికలు తయారు చేసుకోవాలి, ఎటువంటి సమయంలో రెఫెర్ చేయాలి, గర్భిణీ చరిత్ర ను అనుసరించి ఎలాంటి అస్పటల్ కు పంపించాలి అనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో శిక్షకులు డాక్టర్ కిజియా , డాక్టర్ లీల, వైద్యులు పాల్గొన్నారు.





PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )